నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
13 మంగళవారం ఆగస్టు 2024 పేజీలు 08

## ప్రజా సమస్యల ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

### ఎస్.పి హర్షవర్ధన్ రాజు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

### జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



కడప, మేజర్ న్యూస్: జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.

## జిల్లాలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లాలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ ఆవరణలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భారత జాతీయ జెండాతో సెల్ఫీ మరియు సంతకాల సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ..... అన్నమయ్య జిల్లాలో ప్రతి ఇంటి మీద భారత జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారత జాతీయ జెండాతో సెల్ఫీ కార్యక్రమం కోసం ఏర్పాటుచేసిన పోస్టర్ దగ్గర జాతీయ జెండా పట్టుకొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సంతకాల సేకరణకు ఏర్పాటుచేసిన పోస్టర్ పై జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాం

### ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి

కమలాపురం మేజర్‌న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉంటారని ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు సోమవారం కమలాపురం ఎంపీడీవో సభ భవనం నందు సర్పంచ్‌ల పంచాయతీ కార్యదర్శుల కు మూడు రోజుల శిక్షణ సదస్సు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలా ఉంచుకున్నప్పుడే అందరూ ఆరోగ్యకరంగా ఉంటారన్నారు పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత సర్పంచ్‌లదేనని సర్పంచులు బాధ్యతాయుతంగా పనిచేస్తే ఏ పనైనా విజయవంతమవుతుందన్నారు.



## రైతులకు సాగునీటిని విడుదల చేయండి

8లో

### కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

## గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

### ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప ఐటిఐ సర్కిల్, మేజర్ న్యూస్: గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే మాధవి రెడ్డి క్రీడాకారులకు సూచించారు. కడప నగరంలోనీ మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్ (మైన్) అన్నమచార్య విగ్రహం నందు ఎఐఎస్ఎఫ్ వారు నిర్వహించిన క్రీడపోటీల్లో విధ్యార్థులకు సోమవారం ఆమె బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఎన్‌డి యే ప్రభుత్వం క్రీడారంగానికి పెద్ద పీఠ వేస్తోందన్నారు నేటి ఓటమి రేపటి విజయానికి స్ఫూర్తి అన్న నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం కడప నగరంలోనీ నానా పల్లే లో అంజనేయ స్వామి గుడి ప్రక్కన జంగిల్ క్లీర్స్ ఇన్స్ట్రక్షన్ లోఆమె పాల్గొన్నారు.

## స్కూల్ వ్యాన్ బోల్తా పడి విద్యార్థిని మృతి



ఓబులవారిపల్లి : మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల కు చెందిన స్కూల్ వ్యాన్ బోల్తా పడి ఒక విద్యార్థిని మృతి చెందారు. వివరాల్లోకి వెళితే ఓబులవారిపల్లి గ్రామానికి చెందిన ఆకేపాటి మధుసూదన్ రెడ్డి కుమార్తె భవిష్య(2) శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్నది. ఉదయం ఏడు ఎనిమిది గంట మధ్యలో ఓబులవారిపల్లి నుండి స్కూలు వైపు వెళుతూ పాములేరు బ్రిడ్జి సమీపంలో ఎడమవైపు బోల్తా పడింది. సుమారు పది అడుగులు తగ్గు ఉన్న ప్రాంతానికి వాహనం ఒరిగిపోవడంతో కుదుకులకు గురైనది. అందులో ఉన్న భవిష్య అను విద్యార్థిని వాహనం ఎక్కే మెట్ల కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మిగిలిన విద్యార్థులకు స్వల్ప గాయాలు కాగా ఘటన విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆసుపత్రులకు తరలించినట్లు తెలిపారు. ఘటన విషయం తెలుసుకున్న ఓబులవారిపల్లి ఎస్సై మహేష్, రైల్వే కోడూరు సిఐ బాబు, తాసిల్దార్ పీర్ ముని వారి సిబ్బందితో వచ్చి ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించి దర్యాప్తు చేపడుతున్నారు. రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి భార్య ముక్కా వరలక్ష్మి ఘటన స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించారు. మృతి చెందిన బాలికను పోస్టుమార్టం నిమిత్తం రైల్వే కోడూరు ప్రభుత్వ

# చిరు ఉద్యోగుల పై రాజకీయ వేధింపులు ఆపాలి

### ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ డిమాండ్.

కమలాపురం మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి చిరుద్యోగులైన ఆశా ,అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, స్కూల్ స్వీపర్ల, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్, స్వచ్ఛభారత్, పంచాయతీ కార్మికుల పైన రాజకీయ నాయకుల వేధింపులు ఎక్కువయ్యాయని వాటిని నివారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఏఐటియుసిరాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు కమలాపురం మండల తాసిల్దారు శివరామిరెడ్డి కి వినతి పత్రం సమర్పించడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా రోజువారి వేతనముతో పనిచేస్తున్న స్కీం వర్కర్లను ఎన్డీఏ ప్రభుత్వం బలవంతంగా రాజీనామాలు చేయించి రాజీనామాలు చేయకపోతే సరిగా పనిచేయడం లేదని అసంబద్ధమైన ఆరోపణలు చేస్తూ తప్పుడు కంప్లైంట్ ఇచ్చి అధికారులతో స్కీం వర్కర్లను తొలగించాలని రాజకీయ నాయకులు స్కీం వర్కర్ల పైన జరుపుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన స్కీమ్ వర్కర్లైన ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజన స్వచ్ఛభారత్, స్కూల్ ఆయా, స్లీపర్ల, పంచాయితీ కార్మికులను బలవంతంగా తొలగించాలనుకోవడం ప్రభుత్వ తిరోగమన విధానానికి నాంది అని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులే వారి ఓటమికి కారణమని ప్రస్తుతం అలాగే వ్యవహరిస్తే మీకు అదే గతి పడుతుందని అన్నారు. స్కీమ్ వర్కర్లకు కనీస వేతన చట్టాన్ని అమలుచేసి ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం ఫిబ్రవరి నెల 2024లో ఆశా కార్యకర్తలతో చేసుకున్న ఒప్పందపు హామీలను, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలనిడిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్లైన ఆశా, అంగన్వాడి ,మధ్యాహ్న భోజనము, స్కూలు ఆయా ,స్లీపర్లను తొలగిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు



చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలబడతానని వారి అభ్యున్నతి కోసం పాటుపడతానని ప్రకటించినప్పటికీ అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకమునుపే గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరించే స్కీం వర్కర్లైన ఆశ, అంగన్వాడి, మధ్యాహ్నం ,స్కూల్ స్లిప్పర్స్, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ తదితర రంగాల్లో పనిచేస్తున్న ఆ సంఘటితంగా కార్మికుల పైన రాజకీయ వేధింపులు సరికాదన్నారు ప్రభుత్వ సెక్టార్ లో చాలీచాలి వేతనాలతో పని చేస్తున్న వారి పైన ఇలాంటి వేధింపులు ఏమాత్రం మంచిది కాదని వారు ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యు మరియమ్మ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు డి రాణి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి అమ్ములు, అంగన్వాడి ఆశ నాయకులు భారతి ,యశోద, మంజుల, శోభారాణి, వసంత ,వెంకట లక్ష్మమ్మ ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య విద్యార్థి ఉద్యమ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ



బ్రహ్మంగారిమఠం, మేజర్ న్యూస్ : ఐక్యవిద్యార్థి ఉద్యమ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బ్రహ్మంగారి మఠం మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో కూడిన ఎస్ఎఫ్ఐ జెండాను ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కలివేల రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సోమిరెడ్డి పల్లె అరవింద్ అధ్యక్షతన వహించగా కలువేల రాజశేఖర్ మాట్లా డుతూ మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా, దేశానికి స్వతంత్రం కావాలని, సమ సమాజం రావాలని, విద్యా, ఉపాధి అవకాశాలు అందరికీ దక్కాలని కోరుతూ.. జాతీయోద్యమంలో విద్యార్థులు చేసిన పోరాటాలు, త్యాగాలు మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యా దులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు . సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) లోసారి సుధాకర్, స్పె షల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ జి.వెంకటరాముడు, ఫిర్యాదు దారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

### అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం




కడప కార్పొరేషన్ మేజర్‌న్యూస్: సమస్యల పరిష్కారమే ప్రభుత్వ చేయమని కడప నగరపు అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కరించు ప్రజా సమస్యల పరిష్కార నివేదిక కార్య క్రమమును కడప నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు శాఖ ధిపతి, అధికారులతో కలిసి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా మొత్తం 22 అర్జీలు వచ్చాయన్నారు ఇంజనీరింగ్ విభాగం యొక్క అర్జీలు 10 ఉన్నాయన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం యొక్క ఆర్జీలు ఏడు వచ్చినవి రెవెన్యూ విభాగం యొక్క అర్జీలు నాలుగు వచ్చినవి హెల్త్ విభాగం యొక్క అర్జీలు ఒకటి వచ్చిందన్నారు. వచ్చినటువంటి అర్జీలు అన్నిటినీ కూడా సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా శాఖ అధిపతులకు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారణలో ఎటువంటి ఆలస్యత్వం ఉండరాదని వాటికి కేటాయించిన సమయానికి ఆ యొక్క సమస్య పరిష్కరించి విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జి కమిషనర్ మరియు అదనపు కమిషనర్ కే రాకేష్ చంద్రం, ఎస్సీ రత్నాలు రాజు,, సిటీ ప్లానర్ సూరజ్ కుమార్, హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, శాఖధిపతులు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

చాలామంది ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో వారి ఇంటి ముందు భాగం కానీ వెనుక భాగంలో కానీ నీటిని పారేస్తూ ఉంటారని ఆ నీరు ఎటు పోక అక్కడే నిలబడి దోమలు అభివృద్ధి చెంది ప్రజలపై దాడి చేస్తే రోగాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు బయట పారేయకుండా బయట నిలిచి ఉండ కుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు గత ప్రభుత్వం సర్పంచ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సర్పంచులకు గౌరవప్రదమైన స్థానం కల్పిస్తున్నారన్నారు పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా పంచాయతీల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు అధికారులు సర్పంచులు అందరూ కలిసి కృషి చేస్తే పల్లెల రూపురేఖలు మార్చవచ్చునన్నారు మన ఇంటిని ఎలా శుభ్రం చేసుకుంటామో ఊరిని కూడా అలానే శుభ్రం చేసుకోవాలని ఆ బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు గ్రామం మాది కాదులే ఎవరో వచ్చి శుభ్రం చేస్తారులేని ఆలోచన మానుకొని ప్రజలే ముందుకు వచ్చి గ్రామ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు గాంధీ కలలుగన్న స్వరాజ్యం గ్రామా లైనని గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర అభివృద్ధి పథంలో ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అందుకే ముందుగా గ్రామస్థాయిని అంత ప్రాముఖ్యత కలిగిన విధంగా పంచాయతీలను ఏర్పాటు చేశారన్నారు ప్రజలలో చైతన్యం రావాలంటే ముందుగా అధికారులు ప్రజాప్రతిని ప్రతినిధులు అందరు కలిసి ప్రజలతో సమావేశమై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ప్లాస్టిక్ వినియోగం తగ్గించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ప్లాస్టిక్ ఒక సైడు తడి పొడి చెత్త ఒక సైడు వేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అప్పు డే రోగాలు తగ్గించవచ్చునని తెలిపారు కమలాపురం నియోజకవర్గంలో ప్రతి పంచాయతీ పరిశుభ్రత పాటిస్తూ ఆదర్శ పంచాయతీలుగా నిలిచే విధంగా అందరం కలిసి చేద్దామన్నారు ముందుగా రోడ్ల అభివృద్ధికి త్రాగునీరుకు మొదటి ప్రధాని తీస్తున్నామని అందుకోసం నిధులు కేటాయి స్తున్నామని ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సౌకర్యాలు కల్పించాలని ఆయన తెలిపారు మరి ముఖ్యంగా యువత, డ్రగ్స్, గంజాయి వైపు ఎక్కువ ఆకర్షిస్తున్నారని తల్లిదండ్రులు తమ పిల్లలు నడవడిక ఎలా ఉంది ఏం చేస్తున్నారు అనే విషయమై నిగా ఉంచాలన్నారు జిల్లాలో ఎక్కువగా డ్రగ్స్ గంజాయి ఉపయోగిస్తున్న యువతని అర్థమవుతుందని వాటన్నిటిని దూరం పెట్టే విధంగా తల్లిదండ్రులు తమ పిల్లలను పరిశీలిస్తూ ఉండాలన్నా రు గంజాయి డ్రగ్స్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతూ వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, ఎంపీపీ గండి భారతి, ఈవోపీఆర్డి శారద, టిడిపి నాయకులు వాసుదేవ రెడ్డి, ఖాదర్ బాషా, దివాకర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు పాల్గొన్నారు.

## చిరు ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తూ ఒత్తిడి చేయడం అధికార పార్టీ నాయకులకు తగదు



గోపవరం, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వంలో నియమితులయ్యారన్న సాకుతో వివిధ ప్రభుత్వ స్కీం లలో పనిచేస్తున్న (అంగన్వాడి, ఆశ,మధ్యాహ్నం భోజనం) ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, డ్వాక్రా సంఘాల లీడర్లు, మంచినీటి పథకం కార్మికులు, పంచాయతీ , మున్సిపల్, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, స్వచ్ఛభారత్ కార్మికులు చిరుద్యోగులను మానుకోవాలని అధికారులతో తొలగించే విధానాలకు స్వస్తి పలకాలని ఏఐ టియుసి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం బద్వేల్ పట్టణ తహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజుకి ఏఐటియుసి బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది,ఈ సందర్భంగా ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ రోజువారీ వేతనం మీద ఆధారపడి బతుకుతున్న చిరుద్యోగులును అధికార పార్టీ నాయకులు మాటలు విని ఉపాధి అవకాశాలను తొలగిస్తే జీవించడమే కష్టమవుతుంది. ఇలాంటి చర్యలను ప్రజలు హర్షించరు. గతంలో ఆ పార్టీ చేసింది కదా మేము అధికారంలోకి వచ్చాం మేము చేస్తామని సమర్థించుకోవడం సరైనది కాదన్నారు.పార్టీలకు అధికారం శాశ్వతం కాదు, కానీ ప్రజలకు వివిధ సేవలు అందించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మాత్రం శాశ్వతం. ఏ పార్టీ అధికారంలో వున్నా ఈ యంత్రాంగం ద్వారానే ప్రజాపాలన అందించాలి. రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షల మంది కార్మికులు వివిధ ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ఈ కార్మికుల ద్వారా అమలవుతున్న పథకాలన్నీ పేదరిక నిర్మూలన, తల్లుల, పిల్లల ఆరోగ్యం, పొదుపు సంఘాల ద్వారా ఆర్థిక నిర్వహణ లాంటి కీలకమైన లక్ష్యాలతో అమలవుతున్నాయి. గతంలో ఉద్యమించిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ముఖ్యంగా అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్ కార్మికులు చేసిన సమ్మెలకు మద్దతు ఇచ్చిన టిడిపి నాయకులు నేడు ఆ చిరుద్యోగులను తొలగించడం ఏం విధానం? రాష్ట్రంలో అధికార పార్టీ నేతల మెప్పు కోసం ఎంతటి చట్టవిరుద్ధమైన పనులనైనా చేయడం, అధికార పార్టీ మారింది కాబట్టి చిరుద్యోగులను తొలగిస్తామనే విధానాలకు స్వస్తి పలకాలని లేకపోతే జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జయ లక్ష్మమ్మ సునీత యూనియన్ నాయకులు ఓబయ్య ఆనంద్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# నరసింహారెడ్డిని పరామర్శించిన చమర్తి



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్**
ఒంటిమిట్ట మండలం టిడిపి అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డిని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పరామర్శించారు. సోమ వారం ఉదయం ఒంటిమిట్ట మండ లం తప్పెటవారిపల్లె గ్రామం నందు పర్యటిస్తూ తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకుని తన స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటున్న వారిని కలిసి వారి ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కండిషన్ లేని బస్సులు నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్**

అన్నమయ్య జిల్లా, ఓబుల వారిపల్లి మండలం, చిన్నఓరం పాడు వద్ద, ప్రైవేట్ పాఠశాల, వ్యాను బోల్తా పడి, ఒక విద్యార్థి మృతి చెందడం, అనేక మంది విద్యా ర్థులకు గాయాలు అవడం బాధాకరమని, తక్షణం ఆ పాఠ శాల యాజమాన్యంపై, కలెక్టర్ ఆధ్వర్యంలో విద్యా ఉన్నతాధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవకుమార్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా వాహనాలు కండిషన్‌లో లేకపోవడం, బ్రేక్ ఇన్స్పెక్టర్, ప్రైవేటు విద్యాసంస్థల వద్ద మామూలు తీసుకొని, ఎఫ్సీలు ఇచ్చేస్తున్నారని, తెలిపారు. ఆ విద్యాసంస్థ యాజమాన్యంపై వెంటనే చర్య తీసుకోవాలన్నారు. కోడూరు నియోజకవర్గంలో, రాయచోటి, రాజంపేట, మదనపల్లి ప్రైవేటు విద్యాసంస్థలు వాహనాల భద్రతా చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు అన్నారు. ఎంఈఓలు డీఈవోలు, బ్రేక్ ఇన్స్పెక్టర్లు, మామూళ్లు మత్తులో, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని విద్యాసంస్థల, వాహనాలను పరిశీలించాలని, అధిక సంఖ్యలో పిల్లలను రవాణా చేయడం ఆపాలని, చట్ట వ్యతిరేకంగా పనిచేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన బాలిక కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏఐటీయూసీలో చేరిన 30 మంది అంగన్వాడీ కార్యకర్తలు



**కెవి పల్లి మేజర్ న్యూస్** కెవి మండలం కెవిపల్లి సెక్టార్ నుంచి 30 మంది అంగన్వాడీ కార్యకర్తలు ఏఐటీయూసీ అనుబంధమైన ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్‌లో జాయిన్ అయ్యారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి తెలిపారు సోమవారం కెవి పల్లి మండలంలో గ్యారంపల్లి, కెవి పల్లి సెక్టార్ అంగన్వాడీ వర్కర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ, నాగేశ్వరి మాట్లాడుతూ ఏఐటీయూసీ అనుబంధమైన ఏపీ అంగ న్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్‌లో అంగన్వాడీలు చేసినందుకు అభినం దనలు తెలిపారు .2023 డిసెంబర్ 12 నుంచి 2024 జనవరి 22 వరకు 44 రోజులు పాటు అంగన్వాడీల సమస్యలపై అంగ న్వాడీలు వీరోచి తంగా పోరాటం సాగించారని, గత ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా కేవలం హామీలతో సమ్మె విరమింపజేశారన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అంగ న్వాడీల సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని కోరారు. అంగన్వా డీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని, అంగ న్వాడీలకు గ్రాజ్విటీ అమలు చేయాలని కోరారు. అంగన్వాడీలకు పెండింగ్లో ఉన్న బిల్లులు, సెంటర్ అద్దెలు చెల్లించాలని టిఎ డిఎ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్య దర్శి నరసింహులు, అంగన్వాడీలు సుహాసిని, రూప, శ్రీదేవి, ప్రేమ, సీతా, రమణమ్మ,పద్మజ, రంజిత, మీనా, కుమారి పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలి : సిఐ యుగంధర్



**పీలేరు మేజర్ న్యూస్**
అన్నమయ్య జిల్లా పీలేరు మండలం బిస్మిల్లా ఆటో డ్రైవర్లు యూనియన్ లీడర్ బోదేషా అధ్యక్ష తన సోమవారం సిఐ మాట్లా డు తూ విధి నిర్వాహణలో ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రయాణి కులకు సురక్షితంగా చేరవేయాలని, పీలేరు అర్బన్ సిఐ యుగంధర్ ఆటో డ్రైవర్లను సూచించారు. పీలేరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో రైల్వే వంతెనలు,రోడ్డు నిర్మాణ పనులు జరుగుతూ ఉండడంతో ఇరుకు రోడ్లగా ఉండడంతో ఆటో డ్రైవర్లు ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపకుండా ఆటో స్టాండ్ల వారీగా నిలుపుకొని పట్టణంలో పోలీసులకు, ప్రజలకు సహకరించాలని కోరారు. అలాగే కలికిరి, కల్లూరు, రొంపిచెర్ల నుండి వచ్చే ఆటోలు ఏదో ఒక ఆటో స్టాండ్‌ను ఎంచుకొని అక్కడ పార్కింగ్ చేసి ప్రయాణికులతో వెళ్లాలని కోరారు. ప్రతి ఆటో డ్రైవర్ వాహనానికి సంబందించిన ఆర్సీ, ఇన్సూరెన్స్, పోలీస్ నెంబర్, లైసెన్స్ తోపాటు యూనిఫామ్ ధరించాలని అన్నారు. ట్రాఫిక్ పోలీసు లకు వాహనాల తనిఖీల్లో సహకరించాలని, లేదంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఆటో డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అవన్నీ మానుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. పట్టణంలో ఎవరైనా అనుమానితులు లగేజీలు, వగైరా తెస్తారు. అలాంటివారి లగేజీ తనిఖీ చేసి కూర్చోబెట్టుకోవాలని అన్నారు. అనవసరంగా కేసుల్లో ఇరుక్కొనే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. పట్టణంలో ఎవరైనా అనుమానితులు కొత్తవారు తిరిగితే తమకు సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో పీలేరు ఎస్ఐ 1, ఎఎస్ఐ మల్లికార్జున రెడ్డి మల్లికార్జున, హెూమ్‌గార్డ్ మునిరామయ్య, వినయ్ పాల్గొన్నారు.

## మారెమ్మ విగ్రహ ప్రతిష్టకు హాజరు కావాలని ఎమ్మెల్యేకు రాగిమాకులపల్లివాసుల ఆహ్వానం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :**
చీకిలబైలు పంచాయతీ, రాగి మాకులపల్లిలో నూతనంగా నిర్మిం చిన శ్రీమారెమ్మ ఆలయ ప్రారం భోత్సవం,అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి హాజరుకావాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషాను గ్రామ స్తులు కోరారు. ఇందులో భాగంగా సోమవారం ఎమ్మెల్యే నివాసం వద్ద మల్లూ రి మోహన్ రెడ్డి, మల్లూరి శేషాద్రి రెడ్డి, మల్లూరి నవీన్ రెడ్డి, మల్లూరి శ్రీకాంత్ రెడ్డి, మల్లూరి కృష్ణారెడ్డి, రాజన్న, బొంత సోమశేఖర్,శ్యామలమ్మ మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ నెల 21, 22, 23వ తేదీలలో అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం ఉంటుందని, 23వ తేదీన అమ్మవారి విగ్రహ ప్రతిష్టను అత్యంత వైభవంగా జరుగునని, భక్తులకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యక్రమానికి హారవుతాననీ తెలిపారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటులో లోపాలను సవరించాలని వినతి



**మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ :** విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ సర్దుబాటుకు ప్రభుత్వం చొరవ చూపడం హర్షిస్తున్నామని, కాక పోతే ఇందులో లోపాలను సరిద్దిదాలని ఎంఈఓ ప్రభా కర్ రెడ్డికి సోమవారం ఫ్యాప్టో నాయకుల వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యంగా టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో జీతం తీసుకుంటున్న పాఠశాలనే ప్రాతిపదికగా తీసుకోవాలని, మున్సిపల్ మేనేజ్మెంట్ ఉపాధ్యాయులను మున్సిపల్ మేనే జ్మెంటులో సర్దుబాటు చేశాకే ఇతర మేనేజ్మెంటులో సర్దుబాటు చేయాలని, ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం వలన ఉపా ధ్యాయుల కొరత ఉన్నప్పటికీ మిగులు ఉపాధ్యాయులుగా చూపించారన్నారు. లోపాలను సరిదిద్ది న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు పురం వెంకటరమణ, సుధాకర్, మోహన్, ఖాదర్ బాషా పైయని, ఖాజా పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ జరిగేనా

## నిర్లక్ష్యం ఎటు దారి తీసేనో?




**రాజంపేట, మేజర్ న్యూస్** రాజంపేట వ్యాప్తంగా ఇటీవల గాలి వాన బీభత్సానికి నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు పునరుద్ధరణ జరిగిన అనే అను మానాలు వ్యక్తమవుతున్నాయి. రాజంపేట, పోలి, మందరం, పెనగలూరు ప్రాంతాలలో రైతులు వ్యవసాయ పరిధిలోని విద్యుత్ స్తంభాలు పెనుగాలు లకు నేలకొరిగాయి.వాటి పునరుద్ధరణ నెలలు గడుస్తున్నా సంబంధిత విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా రాజంపేట పట్టణంలో బైపాస్ రోడ్ లోని పలు ప్రాంతాల్లో విద్యు త్ స్తంభాలు నెలకొనడంతో ఇప్పటికీ ఆ ప్రాంతాల్లో విద్యుత్ సమస్య నెలకొని ఉంది. నేలకొరిగిన స్తంభాలను తిరిగి పునరుద్ధరణ చేయాలని విద్యుత్ అధికారులను వివరణ కోరగా, గతంలో ఉన్న కాంట్రాక్టర్లను తొల గించారని తిరిగి కొత్తగా కాంట్రాక్టర్లు వస్తే వాటి పునరుద్ధరణ జరుగుతుందని తెలిపారు. అప్పటివరకు పొలాలలో రైతులకు నీటి తిప్పలు తప్పవని అయ్యవారు వచ్చి నంతవరకు అమావాస్య ఆగదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యా కమిటి చైర్మెన్‌గా గెలిచిన జనసైనికుడికి సన్మానం



**రాజంపేట, మేజర్ న్యూస్**
రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాల యము యల్లటూరు భవన్‌లో రాష్ట్రంలోని అన్ని ప్రభు త్వ పాఠశాలలో నిర్వ హించిన విద్యా కమిటి ఎన్నికలలో భాగంగా మన్నూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన చైర్మెన్ ఎన్నిక లలో మన్నూరుకు చెందిన జనసైనికుడు అనుమలగుండం నాగరాజు అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు అనుమలగుండం నాగరాజ ని అభినందించి శాలువాలతో సత్కరించి రాబోయే అన్ని ఎన్నికలలో జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించు కుంటామని పవన్ కళ్యాణ్ ఆశయాలతో జనసేన పార్టీకి అంతటి ప్రజాదరణ వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారదాసు రామచంద్ర, నాసరాన్, నారా మణి, మామిళ్ల చిన్నమల్లి, తుపాకుల బాషా, షేక్. జిలాన్ పాల్గొన్నారు.

# ర్యాగింగుకు పాల్పడితే జీవితం అంధకారమే

## - మిట్స్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ డే




**కురబలకోట, మేజర్ న్యూస్ :**
మదనపల్లి పట్టణం సమీపం లోని అంగళ్లు వద్ద గల మిట్స్ ఇంజ నీరింగ్ కళాశాల నందు సోమవారం యాంటీర్యాగింగ్ డేను జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ మన దేశంలోని ఉన్నత విద్యావ్యవస్థలో ర్యాగింగ్ అనేది కలవరపెట్టే వాస్తవమన్నారు. దీన్ని అరికట్టడానికి యూజీసీ,ఏఐసీటీఈ లాంటి పలు సంస్థలు అనేక రెగ్యులేషన్స్ తీసుకొచ్చాయి. వాటి పాటించని యెడల శిక్షా అర్హులు అవుతారన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ల పట్ల అభ్యంతరకరంగా,అసభ్యంగా ప్రవర్తించడం, ఇబ్బందిపెట్టడం, మత్తు పదార్థా లకు బానిసలుగా మారడంలాంటివి చేపడితే విద్యార్థులు వెంటనే కళాశాల అధ్యాపకులకు యాజమాన్యాలకు బయపడకుండా తెలియజేయాలన్నారు. పోలీసులు ఎప్పుడు బాధితులకు చట్ట ప్రకారం న్యాయం చేయడానికి చూస్తా రన్నారు. అత్యుత్సాహానికిపోయి జైలుపాలు కావొద్దని, జీవితాలను అంధకారం చేసుకోవద్దని, సీనియర్ విద్యార్థులకు ఆయన తెలియజేసారు. ఇటీవల జరుగుతున్న సైబర్ మోసాల్లో ఎక్కువగా చదవుకున్న వారే మోసపోతున్నారని, వీటిపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండా లన్నారు. కార్యక్రమంలో అడ్వైజర్ ఆర్ అండ్ డి తులసీరామ్ నాయుడు,ఫస్ట్ ఇయర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చంద్ర మోహన్ పాల్గొన్నారు.

# సచివాలయ సెక్రెటరీల సమస్యలు పరిష్కరించాలి

టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డికి వినతిపత్రం



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: కడప జిల్లా లోని అర్బన్ లోకల్ బాడీస్ నందు పనిచేయుచున్న వార్డ్ పరిపాలన కార్యదర్శులు, సంఘం సభ్యులు కడప పార్లమెంటు నియోజక వర్గం ఇన్చార్జి భూపేష్ రెడ్డి గారిని కలిసి వారి సమస్యలను తెలియజేశారు. ఈ మేరకు సచివాలయం కార్యదర్శుల విలీనం నేపథ్యంలో వార్డ్ పరిపాలన కార్యదర్శులను మాతృత్వ శాఖ అయినటు వంటి మున్సిపల్ శాఖ నందు విలీనం చేసి జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ కల్పించుటకు వినతి పత్రం సమర్పించారు. గతంలోని 2 సంవత్సరాల సర్వీసునకు నోషనల్ ఇంక్రిమెంట్ఇవ్వాలని, 9 నెలల కాలానికి ఆరియర్ బకాయిలు చెల్లించాలని విన్నవించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి వారి సమస్యలకు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఇందులో జిల్లా కమిటీ సభ్యులు రాఘవేంద్ర, రఫీ, ఇర్ఫాన్, ప్రవీణ్, యాకోబులు పాల్గొన్నారు.

## జీవో 117 ను వెంటనే రద్దు చేయాలి

ఏపిటిఎఫ్




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని ఏపీటీఎఫ్ రీజియన్ కార్యాలయం నందు ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటదిశగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ జడ్పీ హైస్కూల్ నందు ప్రమోషన్ ఇచ్చి ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడం వలన ప్రైమరీ స్కూల్ లు బలోపేతం జరుగును. గత పాలకులు చేసిన జీవో 117 వెంటనే రద్దు చెయ్యాలని కోరారు. ఉపాధ్యాయుల పని సర్దుబాటు చేయడంలో చాలా లోపాలు ఉన్నాయి అని వెంటనే వాయిదా వెయ్యాలని జిల్లా ఉపాధక్షులు సత్తార్ కోరారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు రావలసిన బకాయిలు, ఐఆర్ వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు రామభూపాలరెడ్డి, సుబ్బయ్య, అన్వర్ భాష, సుబ్బారెడ్డి,. శ్రీనివాసుల రెడ్డి శేషారెడ్డి, వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ



ముద్దనూరు, మేజర్‌న్యూస్:ముద్దనూరు మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు, గ్రామపంచాయతీల కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ముద్దనూరు ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్, ఈవోపీఆర్డి వీరభద్రుడు, ఏవో అల్తాఫ్ హుస్సేన్ ఈ కార్యక్రమంలో పాల్గొని సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్ మాట్లాడుతూ పారిశుధ్యం పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే గ్రామపంచాయతీలలో వ్యర్థాల సేకరణ జరగాలని తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీలలో వీధిలైట్ల ఏర్పాట్లకు తగు చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచులు, గ్రామపంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# యువత జీవిత లక్ష్యాలపై దృష్టి పెట్టాలి

డాక్టర్ మార్కారెడ్డి,




పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : సమాజ సేవ చేసేందుకు యువత నడుం బిగించాలని రిటైర్డ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మార్కారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు అధ్యక్షతన అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కారెడ్డి మాట్లాడుతూ చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా తమ జీవిత లక్ష్యాలపై దృష్టి పెట్టాలన్నారు. ఉన్నతమైన వ్యక్తిత్వంతోనే జీవితంలో గొప్ప గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. చిన్న వయసులోనే సేవకు అంకితమైన రామకృష్ణారెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రంగసముద్రం ఎంపిటిసి కల్వకురి రమణ మాట్లాడుతూ తాను చదివిన కళాశాలకు తన వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. అనంతరం సామాజిక సేవ చేస్తున్న యువకులను ఘనంగా సత్కరించారు. యువతకు మేలుకో నేస్తమా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గురుమూర్తి, రోడ్డు సేఫ్టీ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ రవి శంకర్, మదర్ థెరిస్సా ఫౌండేషన్ కో ఆర్డినేటర్ చిత్తా గిరిప్రణీత్ రెడ్డి , వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, సంస్థ ప్రతినిధులు రోశిరెడ్డి, పీరారెడ్డి, కిరణ్ కుమార్ అధ్యాపకులు సులోచన, వెంటరావు, ఈశ్వరయ్య, హరిబాబు, నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిరు ఉద్యోగులపై బెదిరింపులు తగవు

మానుకోవాలని, తొలగిస్తామని కక్ష సాధింపులు తగవు

ఏఐటియుసి,



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కార్మికులపై బెదిరింపులు మానుకోవాలని, వారినితొలగింపు చర్యలకు పూనుకోవడం గాని,వేధింపులకు దిగడం జరిగితే సహించేది లేదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియమితులయ్యారన్న సాకుతో వివిధ ప్రభుత్వ స్కీం లలో పనిచేస్తున్న (అంగన్వాడి, ఆశ,మధ్యాహ్నం భోజనం) ఉపాధి హామీపథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, డ్వాక్రా సంఘాల లీడర్లు,స్వచ్ఛభారత్ కార్మికులు తదితర చిరుద్యోగులను మానుకోవాలని అధికారులతో తొలగించే విధానాలకు స్వస్తి పలకాలని ఏఐటియుసి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం పోరుమామిళ్ల మండల డిప్యూటీ తహసిల్దార్ సంజీవ్ రెడ్డి కి ఏఐటీయూసీ మండల సమితి వినతి పత్రం సమర్పించారు. రోజువారీ వేతనం మీద ఆధారపడి బతుకుతున్న చిరుద్యోగులును అధికార పార్టీ నాయకులు మాటలు విని ఉపాధి అవకాశాలను తొలగిస్తే జీవించడమే కష్టమవుతుంది. ఇలాంటి చర్యలను ప్రజలు హర్షించరు. గతంలో ఆ పార్టీ చేసింది కదా మేము అధికారంలోకి వచ్చాం మేము చేస్తామని సమర్థించుకోవడం సరైనది కాదన్నారు. పార్టీలకు అధికారం శాశ్వతం కాదు, కానీ ప్రజలకు వివిధ సేవలు అందించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మాత్రం శాశ్వతం. ఏ పార్టీ అధికారంలో వున్నా ఈ యంత్రాంగం ద్వారానే ప్రజాపాలన అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, సహాయ కార్యదర్శి కేశవ, అధ్యక్షులు మహమ్మద్ రఫీ, చాంద్ బాషా, భోజన నాయకురాలు రేణుకమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యత చేపట్టిన ఎస్ఐ చిరంజీవి




కలసపాడు, మేజర్‌న్యూస్: కడప జిల్లా వ్యాప్తంగా సబ్ ఇన్స్పెక్టర్లను బది లీ చేస్తూ పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యత చేపట్టారు. ఈయన గతంలో పొద్దుటూరు సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారు. బదిలీల్లో భాగంగా ఎస్సై చిరంజీవి కలసపాడు పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించరు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ నాగ మురళి ఎర్రగుంట్లకు బదిలీ ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ కలసపాడు మండలంలోని ఎక్కడ ఎలాంటి. అవాంఛనీయ సంఘటనలు అసాంఘిక కార్య కలపై నాటు సారా బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి పెడతానని ప్రజలు ఏ సమస్య ఏదైనా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని ఎస్సై చిరంజీవి తెలిపారు

## గ్రంధాలయాలను వినియోగించి విజ్ఞానవంతులు కావాలి

ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



వేంపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేయకుండా గ్రంధాలయాలను వినియోగించుకోవాలని, విజ్ఞానవంతులుగా తయారు కావాలని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా సూచించారు. సోమవారం ట్రిపుల్ ఐటీ సెంట్రల్ లైబ్రరీలో జాతీయ గ్రంధపాలకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రంధాలయ అధికారి డాక్టర్ కోనప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డైరెక్టర్ హాజరై విధ్యార్థులకు గ్రంధాలయాలపై వివరించారు. భవిష్యత్తులో ఎదుగుదలకు గ్రంధాలయాలు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. గ్రంధాలయ పితామహుడు ఎస్.ఆర్.రంగనాథన్ గుర్తుగా ఆయన జన్మదినం రోజున జాతీయ గ్రంధపాలకుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి తమ ఇంట్లో గ్రంధాలయం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కూల్ వ్యాన్ బోల్తా పడి విద్యార్థిని మృతి

(మొదటి పేజీ తరువాయి)



ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాద ఘటన విషయం తెలుసుకొని భారీ ఎత్తున ప్రజలు గుమ్మి కూడరు. రోడ్ల పైన భారీ ఎత్తున గుంతలు ఉండడం, అలాగే వాహనాలు కండిషన్లో లేకపోవడం, వాహన చోదకులు నిర్లక్ష్యంగా నడిపించడం వంటి కారణాలతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు భారీ ఎత్తున ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రారంభమైన ముందస్తు పంద్రాగస్ట్ సంబరాలు

- కళాశాలల విద్యార్థులచే పట్టణంలో భారీ ర్యాలీ
- హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో ముందస్తు 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.మూడు రోజులు పాటు నిర్వహించే ఈ సంబరాల్లో భాగంగా తొలిరోజైన సోమవారం పట్టణంలోని డిగ్రీ,ఇంటర్మీడియట్ ప్రభుత్వ,ప్రైవేటు కళాశాల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రారంభమైన ఈ ర్యాలీని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ కూడలి,సిటిఎం రోడ్, సబ్ కలెక్టర్ కార్యాలయం, చిత్తూరు బస్టాండ్, బెంగళూరు బస్టాండ్, అనిబిసెంట్ సర్కిల్ మీదుగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తొలిరోజు ర్యాలీ కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు.కళాశాల విద్యార్థులు, కరస్పాండెంట్లు, ఎన్జీవో సంస్థల ప్రతినిధులు త్రివర్ణ ప్రతాకాన్ని,స్వాతంత్ర సమర యోధులు, జాతీయ నాయకుల ప్లకార్డులను చేత పట్టుకుని దేశభక్తిని చాటు కున్నారన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా కనీవిని ఎరుగని రీతిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించబోతున్నామన్నారు.ఇందులో భాగం గా నేడు అనగా మంగళవారం ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే ర్యాలీ ఉంటుందన్నారు. ఇక 14వ తేదీ ఉదయం నుండి రాత్రి వరకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. టిటిడి ఆస్థాన గాయని శోభ రాజు నేతృత్వంలో గానం ఉంటుందన్నారు. వేడుకలకు పట్టణ ప్రజలు, ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జ్ఞానాంబిక కరస్పాండెంట్ రాటకొండ గురు ప్రసాద్, వెంకట రెడ్డి, డాక్టర్ ఎన్.సేతు, అపుష్మా జిల్లా అధ్యక్షులు ఎన్.రఘునాథరెడ్డి, సాయి చైతన్య కళాశాల కరస్పాండెంట్ నిర్మల్ కుమార్ రెడ్డి, ఫోర్డ్ డైరెక్టర్ లలితమ్మ, జనసేన దారం అనిత, గంగారపు రామ్మూర్తి నాయుడు, మార్పూరి నాగార్జున బాబు, నాగూర్‌వలి, రేగడి ప్రసాద్‌కుమార్, బీదం గురునాథ్‌యాదవ్, జీవి నాయుడు, మార్పూరి వరుణ్, తమ్మిశెట్టి రామకృష్ణ, బాబా, పూలకుంట్ల హరిబాబు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈక్రాప్ పంట నమోదు తప్పనిసరి

లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్



**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్ర పరిధిలోని అన్ని గ్రామాలలో ఈ ఖరీఫ్ 2024లో సాగు చేసిన ప్రతి పంటకు సంబం ధించి పంట నమోదు చేసుకోవా లని రైతులకు మండల వ్యవసాయధికారి రమేష్ సూచించారు. సోమవారం బోనాల గ్రామంలో జరుగుతున్న ఈ -పంట నమోదు కార్య క్రమాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఏవో రమేష్ ఆయన మాట్లాడుతూ ఈ పంట నమోదు అయితేనే ఉచిత పంటల భీమా వర్తిస్తుందని, అలాగే ఈ సవంత్సరం ఖరీఫ్ సీజన్ గత ఏడాది విధానాన్నే అమలులోకి ఉంటుంది. ఆయన ప్రత్యేకంగా వివరించారు. కావున సాగు చేస్తున్నా ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులవుతారని తెలియచేసారు. కార్యక్రమంలో బోనాల రైతు సేవా కేంద్రం సిబ్బంది జగదీశ్వర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# మండల కేంద్రమా... మాయాబజారా?!

- అడుగు తీసి అడుగు వేయలేం
- రోడ్డుపైనే దుకాణాలు
- వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



పుల్లంపేట, మేజర్ న్యూస్ మండల కేంద్రమైన పుల్లంపేటలో బజారు పరిసరాలు చూస్తే ఇది మండల కేంద్రమా లేక మాయాబజారా అని అనిపించక మానదు. ఎందుకంటే ఉదయం పూట కూరగాయల దుకాణాలతో, టిఫిన్ సెంటర్లతో, బ్యాంకులతో, ఆటోలతో ఉక్కిరిబికరిగా ఉండే ప్రధాన రహదారి, సాయంత్రం పూట పండ్ల దుకాణాలతో, పానీ పురి అంగళ్లతో, చిరు తిండి దుకాణాలతో అస్తవ్యస్తంగా ఉంటుంది. అది ఎంతలా అంటే ఒక బస్సు ఈ మార్గంలో వస్తే ఇంకొక వాహనం ఏది అవతల వైపుకి వెళ్లే పరిస్థితి కనిపించినంతగా దుకాణాలు ఉండడంలో తప్పులేదు కానీ మరి రోడ్డున ఆక్రమించుకొని పూర్తిగా రోడ్డుపైనే దుకాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేసుకోవడంతో బజారులో పరిస్థితి పద్మవ్యూహం లా కనిపిస్తుంది. దీనికి తోడు పుల్లంపేట మండల కేంద్రంలో ఆటో స్టాండ్ లేకపోవడంతో ఆటో వాళ్ళు కూడా రోడ్ల పైన ఎక్కడపడితే అక్కడ బండ్లు పార్కింగ్ చేయడంతో పుల్లంపేట మండల కేంద్రంలోని మెయిన్ బజార్ మాయాబజార్ల కనిపిస్తుంది. ఎవరైనా బజార్లో ఏదైనా పని నిమిత్తం వాహనాలు నిలుపుదల చేస్తే ఇక రోడ్డు ఆక్రమించిన వ్యాపారస్తుల దాడి అంతా కాదు. పూర్తిగా బజార్ను ఆక్రమించి రోడ్డుపైనే వ్యాపారాలు చేసుకుంటూ వాహనదారులను, ప్రజలను ఇబ్బందులు పడేలా చేస్తున్న చర్యలను అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో రోజురోజుకి పుల్లంపేట మండల కేంద్రంలో పరిస్థితి దారుణంగా తయారైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలో క్రమ పద్ధతిలో దుకాణాలు ఏర్పాటు చేసుకునేల రోడ్ల పైన దుకాణాలు ఏర్పాటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్లపైనే దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారాలు చేసుకోవడం వలన చిరు వ్యాపారాలకు లాభాలు ఉన్న వాహనదారులు అదుపుతప్పి దుకాణాల వైపు వెళ్తే జరిగే ప్రమాదాలను కూడా ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కావున అధికారులు పుల్లంపేట మెయిన్ బజార్లో రోడ్ల పైన నిర్వహిస్తున్న వ్యాపారాలను అరికట్టవలసిందిగా పలువురు కోరుతున్నారు.

# అకుంఠిత దీక్షతోనే లక్ష్య సాధన

పోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట, మేజర్ న్యూస్** అకుంఠిత దీక్షతోనే లక్ష్య సాధన సాధ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు.రాజంపేట ద్రోణాచార్య మాస్టర్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు దక్షిణ భారత జాతీయ స్థాయి టైక్వాండో పోటీలలో ప్రతిభ చూపి పథకాలు సాధించిన సందర్భంగా సోమవారం జిఎంసి క్లబ్‌లో క్రీడాకారులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోతుగుంట రమేష్ నాయుడు పాల్గొని క్రీడాకారులకు పథకాలు, సర్టిఫికెట్లతో పాటు జట్టుకు ఓవరాల్ ఛాంపియన్ షిప్ కప్ కూడా ను అందించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాజంపేట నుంచి జాతీయస్థాయిలో క్రీడాకారులు రాణించడం అభినందనీయమని అన్నారు. క్రీడలలో రాణించాలంటే క్రీడాకారులకు ఓర్పు, పట్టుదల, కృషి ఉండాలని సూచించారు. ఈ ఏడాది ప్యారిస్‌లో జరిగిన ఒలంపిక్స్ లో 150 కోట్లు జనాభా కలిగిన భారత్ కేవలం 6 పతకాలు సాధించి 71 వ స్థానంలో నిలవడం నిర్వేదానికి గురి చేసిందని అన్నారు. దేశంలో ఎందరో ఆదర్శనీయమైన క్రీడాకారులు ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థినీ, విద్యార్థులు క్రీడలలో రాణించి మన ప్రాంతానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. క్రీడలలో మార్షల్ ఆర్ట్స్ సాధన అత్యున్నతమైనదని ప్రస్తుత సామాజిక పరిస్థితులలో యుద్ధ విద్యలు నేర్చుకోవడం ఆవశ్యమని తెలియజేశారు. అకాడమీ గ్రాండ్ మాస్టర్ సునీల్ మాట్లాడుతూ ఈ నెల 10 మరియు 11వ తేదీలలో తిరుపతిలో జరిగిన దక్షిణ భారత జాతీయ స్థాయి టైక్వాండో పోటీలలో తమ అకాడమీ నుంచి ఎనిమిది మంది క్రీడాకారులు పాల్గొని ఎనిమిది మంది పతకాలు సాధించడం జరిగిందని తెలిపారు. జూనియర్ విభాగంలో కె.వెంకట్ వినయ్ కుమార్, టి.కోమల్ కార్తికేయ, కే.పునీత్, కే.సాయి సాత్విక్ లు స్వర్ణ పతకాలు, సబ్ జూనియర్ విభాగంలో వై.దక్షిత రజత పతకం, జూనియర్ విభాగంలో టి.లోహిత్, ఎం.రామ్ నరసింహ రితేష్, ఈ.సుహార్స్ లు కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. అనంతరం అకాడమీ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడును శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ఆ అధికారులకు లేదు ఆసక్తి

శిక్షణ తరగతులంటే అనాసక్తి ...తీరు మార్చుకొని నాయకులు



**వీరబల్లి, మేజర్ న్యూస్** మండలంలోని పంచాయతీ కార్య దర్శులకు సర్పంచ్లకు ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం మంగళవారం రెండు రోజులు తమ విధి విధానాలపైన శిక్షణ తరగ తులు నిర్వహించడం జరిగింది. మొదటి రోజైన సోమవారం కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది హాజ రయ్యారు. వారితోపాటు సానేపాయి, తాటికుంటపల్లె, గుర్రప్ప గారి పల్లె, సర్పంచులు మాత్రమే హాజరయ్యారు. వీరు అర్ధగంట మాత్రమే కూర్చుని పోటోలు తీసిన తర్వాత తిరిగి వెళ్ళిపోవడం జరిగింది. మిగతా పంచాయతీలకు సంబం ధించన వారు గైర్హాజరు కావడం జరిగింది. గంటలోపే వీరికి ఏర్పాటుచేసిన కుర్చీలన్నీ ఖాళీ కావడం జరిగింది ఈ విధంగా స్పందన లేని శిక్షణ తరగతులు ఎందుకు ఏర్పాటు చేసారన్నది పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి శిక్షణా తరగతులను ప్రారంభించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ శిక్షణా తరగతులు ఇర్వహించడం వలన తెలుసు కోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని తప్పకుండా ప్రతి ఒక్కరు సాయంకాలం వరకు ఉండాలని ఆదేశించారు. మండలంలో వైసీపీకి ఎక్కువ శాతం సర్పంచ్లు ఉండడంతో ఎవరు హాజరు కాలేదు. దీన్ని బట్టి స్పందన లేని శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతున్నది. మంగళ వారం జరగబోవు శిక్షణా తరగతులకు ఎంతమంది హాజరవుతారో వేసి చూడవలసి ఉంది.

# ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణ రెడ్డి

**రామాపురం మేజర్ న్యూస్:**



రామాపురం మండల అభివృద్ధి అధికారి గా ఎస్ సూర్యనారాయణ రెడ్డి సోమ వారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల ముందు ఇక్కడ పనిచేస్తున్న ప్రభాకర్ అనంతపురం జిల్లా ఆయన స్థానానికి వెళ్లిపోవడంతో రామాపురం కు కర్నూలు జిల్లా చాగలమరి ఎంపీడీవో పని చేస్తూన్న సూర్యనారాయణ రెడ్డి పనిచేస్తూ రామాపురానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తమ దృష్టికి వచ్చే పరిష్కరిస్తామన్నారు.

# చట్టాలపై అవగాహన పెంచుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడండి

జడ్పిటిసి వైస్ ఎంపీపీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పంచాయతీరాజ్ చట్టాలపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉంటే గ్రామాల అభివృద్ధి సులువుగా జరుగుతుందని జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఉప మండల అధ్యక్షుడు సి భాష రాజశేఖర్ పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో వరప్రసాద్ రావు, ఈవో అండ్ పిఆర్ఆర్‌డి రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయ సముదాయంలోని రైతు భరోసా కేంద్రంలో ప్రారంభించారు. ముందుగా డ్రగ్స్ రహిత భారతదేశం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నిధుల వినియోగంతో పాటు స్థానికంగా ఆదాయాన్ని సమకూర్చుకోవాల్సిన అవసరం చాలా ఉందన్నారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, వీధిలైట్లు వంటి మౌలిక సదుపాయాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు . కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ చంద్రశేఖర్, మేజర్ పంచాయతీ సర్పంచులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు ఘన సన్మానం




కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని చెన్నారెడ్డి పల్లె ఆర్.సి.యం ఉన్నత పాఠశాల నందు ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ వారి ఆధ్వ ర్యంలో పాత్రికేయులకు సన్మాన కార్యక్రమాన్ని చెన్నారెడ్డి పల్లె పూర్వ విద్యార్థు లైన సిద్దిపేట జోజి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయుల గురించి మాట్లాడుతూ నిరంతరం ప్రభుత్వ అధికారులతోనూ ప్రజలతోనూ మధ్య వర్తత్వంగా ఉంటూ నీతి న్యాయాన్ని సమపాళ్లల్లో పంచుకుంటూ ఉన్న వాస్తవాలను వెలికి తీసి ప్రతి అక్షరం ప్రజల పక్షం వైపే ఉంటూ ప్రజలకు మే ము సైతం అంటూ భరోసా ఇస్తున్న పాత్రికేయులను ఆయన అభినందించారు.

## క్రీడాకారిణి ఆర్థిక సహాయము



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : పోలతల దేవస్థానం సిబ్బంది క్రీడాకారిణి ఆర్థిక సహాయము 23.116.00 కడప జిల్లా పెండ్లీమరి మండలము తిప్పిరెడ్డిపల్లి గ్రామము దర్బార్ పేటకు చెందిన శ్రీకాంత్ అంతర్జాతీయ వాలీబాల్ పోటీలో నేపాల్ నగరంలో ఫక్క్ర పట్టణంలో ఈ నెల 22 నుండి 25 వరకు జరిగే పోటీలో నిరుపేద కుటుంబంలో ఏ శ్రీనివాసులు ఏ గంగాబ వానికి కుమారుడు ఏ శ్రీకాంత్ వాలీబాల్ క్రీడారంగంలో గాను సెలెక్ట్ అయినాడు సదరు శ్రీకాంత్ తల్లిదండ్రులు తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉండడంతో దినపత్రికల నందు వచ్చిన వార్తను చూసి పోలతలE.oస్పందించి తన వంతు ఆర్థిక సహాయం తో పాటు దేవస్థానంలో పనిచేయుచున్న సిబ్బంది సహాయ సహకారంతో కలిసి 23,116.00.లను సీరిగేరెడ్డి రాజారెడ్డి చేతుల మీదుగా పోలతల శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానము కార్యాలయం నందు అందజేసినట్లు కే శ్రీనివాసులు తెలిపారు ఈ కార్యక్రమంలో నారపరెడ్డి బాల రాజారెడ్డి అర్చకులు సిబ్బంది నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు. శ్రీకాంత్‌కు తమ సిబ్బంది సహాయము చేసినందులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# స్కీమ్ వర్కర్స్ పై వేధింపులు ఆపాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్.




చెన్నూరు మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి చిరుద్యోగులైన ఆశా, అంగన్వాడి,మధ్యాహ్న భోజనం, స్కూల్ స్వీపర్ల,స్వచ్ఛభారత్, పంచాయతీ కార్మికుల పైన రాజకీయ నాయకుల వేధింపులు ఎక్కువయ్యాయని వాటిని నివారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్,కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్‌లు డిమాండ్ చేశారు. ఏఐటియుసి రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు చెన్నూరు మండల తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా రోజువారి వేతనముతో పనిచేస్తున్న స్కీం వర్కర్లను బలవంతంగా రాజీనామాలు చేయించి రాజీనామాలు చేయకపోతే సరిగా పనిచేయడం లేదని తప్పుడు కంప్లైంట్ ఇచ్చి అధికారులతో స్కీం వర్కర్లను తొలగించాలని రాజకీయ నాయకులు స్కీం వర్కర్ల పైన జరుపుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన స్కీమ్ వర్కర్లైన ఆశా,అంగన్వాడి, మధ్యాహ్న భోజన స్వచ్ఛభారత్,స్కూల్ ఆయా, స్లీపర్ల,పంచాయితీ కార్మికులను బలవంతంగా తొలగించాలనుకోవడం ప్రభుత్వ తిరోగమన విధానానికి నాంది అన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పులే వారి ఓటమికి కారణమని ప్రస్తుతం అలాగే వ్యవహరిస్తే మీకు అదే గతి పడుతుందన్నారు.స్కీమ్ వర్కర్లకు కనీస వేతన చట్టాన్ని అమలుచేసి ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం ఫిబ్రవరి నెల 2024లో ఆశా కార్యకర్తలతో చేసుకున్న ఒప్పందపు హామీలను,ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.స్కీమ్ వర్కర్లైన ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజనము,స్కూలు ఆయా,స్లీపర్లను తొలగిస్తే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు ఎస్.అయ్యా వారమ్మ,జిల్లా ఉపాధ్యక్షులు నసూయ,ఉమామహేశ్వరి, చిన్న అనసూయ,రాజేశ్వరి సులోచన తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణం కొరకు నారాయణ జూనియర్ కాలేజ్ 5,110/- విరాళాలు

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి సేవలు విస్తృతం చేసేందుకై నూతన భవనం నిర్మాణం కొరకు విరాళాలు సేకరిస్తున్న విషయం తెలుసుకున్న పులివెందుల నారాయణ కాలేజ్ ప్రిన్సిపల్ సుమన్ కుమార్ అధ్యాపక బృందం మరియు విద్యార్థులు చే సేకరించి న విరాళం మొత్తం కళాశాల ప్రిన్సిపల్ సుమన్ కుమార్ చేతులమీదుగా సోమవారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కు అందజేశారు

## పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గుర్తించాలి

నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ నాగరాజు



రాజుపాళెం, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతిల స్వచ్ఛ భారత్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు కార్మికులతో కలిసి సోమవారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. వాన,గాలి, ఎండలు అనుకోకుండా నిర్విరామంగా పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న స్వచ్ఛ భారత్ కార్మికులకు తగిన వేతనం ఇవ్వకపోవడంతో పాటు సకాలం లో చెల్లించాల్సిన వేతనాలు ఇవ్వడం లేదన్నారు. కార్మికులు వేతనాలు చెల్లించ కపోవడంతో వారి కుటుంబ పోషణకు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుం దన్నారు.వారి శ్రమను గుర్తించి సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ వేతనాలు విషయంలో తక్షణం సంబంధిత అధికారులు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు సుం దరం, కుమారి, ఓలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కిల్కారి సేవలపై అవగాహనా సదస్సు



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సోమవారం డిఎమ్‌హెచ్‌వో డాక్టర్ నాగ రాజు ఆధ్వర్యంలో ఆశ నోడల్ ఆఫీసర్స్ కు కిల్కారి మొబైల్ అకాడమీ సేవలు గురించి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ కీర్తి, భారత ప్రభుత్వం వారి కిల్కారి సేవలు మొబైల్ ద్వారా గర్భవతిగా నమోదయిన తర్వాత నాలుగో నెల నుండి ప్రసవం అయ్యే వరకు మరియు ప్రసవము అయిన తరువాత ఒక సంవత్సరం బిడ్డ వరకు ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారము గురించి, ఆస్పత్రి ప్రసవము, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి ఫోన్ కాల్ చేయడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. కిల్కారి మొబైల్ నెంబర్ 01244451660గా ప్రభుత్వం వారు కాల్ చేసి ఆరోగ్య సేవల గురించి తెలియ చేస్తారు. ఫోన్ తీయలేని పరిస్థితిలో రిటర్న్ కాల్ నంబర్ 14423 ఫోన్ చేసి మరలా వినవచ్చును. ఈ 14423 నంబరు ఉచితంగా చేసుకొనవచ్చును అని చెప్పారు. ఈ సమావేశమునకు డెమో, పీహెచ్‌ఎన్ , కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్, ఆశ కోఆర్డినేటర్, ఆశ నోడల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## జమ్మలమడుగు ముద్దనూరు రోడ్లో చిరుత సంచారం కలకలం



జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్: జమ్మలమడుగు నుండి ముద్దనూరు వెళ్ళేటువంటి రోడ్డులో పార్టీకి దగ్గరగా ఉన్నటువంటి కొండ ప్రాంతంలో చిరుత సంచారం కలకం ప్రజలు తెలియ జేస్తున్నారు. ముద్దనూరు రోడ్డులో ముద్దనూరు పట్టణంలోని వ్యర్థాలను జమ్మలమడుగు రహదారిలో వేస్తున్నటువంటి కారణంగా అక్కడే ఒక వ్యర్థాల కోసం గుంపులుగా రావడంతో వాటిని పట్టుకోవడానికి చిరుత రావడం జరిగిందని కొండ ప్రాంతంలో ఉన్నటువంటి గొర్రెల కాపరులు తెలియజేశారు. ప్రజలు ఈ కొండ ప్రాంతంలో తిరగడానికి భయభ్రాంతులవుతున్నట్లు వెంటనే అటవీశాఖ అధికారులు ప్రజల చర్యలు తీసుకోవాలని ప్రజల కోరారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కు ముస్తాబు అవుతున్న పోలీసు పెరేడ్ గ్రౌండ్

ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



కడప క్రైమ్ మేజర్‌న్యూస్: ఈ నెల 15(గురువారం)న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పోలీసుల కవాతు రిహార్సల్స్ ను కడప నగరంలోని జిల్లా పోలీసు పరేడ్ ముస్తాబైంది.ఈ ఏర్పాట్లను సోమవారం ఎస్పీ హర్షవర్ధన్ రాజు పరిశీలించారు. పెరేడ్ రిహార్సల్‌లో భాగంగా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కవాతు రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పరిశీలించారు. కవాతు పరిశీలన వాహనంలో జిల్లా ఎస్పీ గారు వెళ్ళి పోలీసుల, మరియు హెూంగార్డ్స్ తో పాటు ఎన్.సి.సి, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల కవాతును పరిశీలించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు గ్యాలరీల ఏర్పాటు, కల్పించాల్సిన భద్రత ఏర్పాట్లను, సౌకర్యాల గురించి సమీక్షించి జిల్లా ఎస్పీ పరిశీలించారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు ఘనంగా చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్ ఎస్.ఎస్.వి కృష్ణారావు , ఆర్.ఐ లు ఆనంద్, వీరేష్, శ్రీశైల రెడ్డి, ఆర్ ఎస్సైలు పాల్గొన్నారు.

# అసంబద్ధ పని సర్దుబాటును బహిష్కరిస్తున్నాం

## ఫ్యాప్టో పుల్లంపేట మండల కమిటీ



**పుల్లంపేట, మేజర్ న్యూస్**
ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ అసంబద్ధాలతో కూడుకొని, లోపభూ యిష్టంగా ఉందనీ, ఉపాధ్యాయ సంఘాలుగా చెప్పిన ఏ అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, ఏకపక్షంగా రాష్ట్ర విద్యాశాఖ ఈ ప్రక్రియను ఈరోజు అత్యవసరంగా చేపడు తుందనీ, కావున దీన్ని నిరసిస్తూ ఈరోజు పుల్లంపేటలో జరిగే కౌన్సిలింగ్‌ని బహిష్క రిస్తున్నామనీ ఫ్యాప్టో మండల కమిటీ నాయకులు తెలియజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి జీఓ 117ను రద్దు చేయాలని, జిఓ 53 ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు నరేంద్ర నాథ్, రమణయ్య సర్తాజ్ హుస్సేన్, రమణమూర్తి, బాల నరసింహులు, సిద్దయ్య, ఎస్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

# అన్నమాచార్య విద్యార్థి ఆత్మహత్య



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్** అన్నమాచార్య ఇంజ నీరింగ్ కళాశాల విద్యార్థి సోమ వారం పవన్ కళ్యాణ్ ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రాజంపేట మండలం హస్తవరం వద్ద పవన్ కళ్యాణ్ రైల్ ట్రాక్ మధ్యలో రెండు చిత్తుల పైకెత్తి నిలబడి ఉండగా గేట్మెన్ చూసి కేకలు వేస్తున్న ఆగకపోవడంతో రైలు కింద పడి మృతి చెందాడు. మృతుడు అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎంసిఏ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. మృతుడు పవన్ కళ్యాణ్ స్వస్థలం పోరుమామిళ్లగా పోలీసులు గుర్తించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతదేహం ఛిద్రం కావడం తో పంచ నామా నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రెవిన్యూ పరంగా ఉన్న సమస్యలను త్వరిత గరితున పరిష్కారం చేయడానికి ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం అమలు చేసిందని రైల్వే కోడూరు ఇంచార్జ్ తాసిల్దార్ రెడ్డి ప్రసాద్ తెలిపారు సోమవారం తాసిల్దార్ కార్యాల యంలో పలు రెవిన్యూ సమస్యలపై ప్రజలు రైతుల నుంచి వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన వినతులను పరిశీలించి పరిష్కారం చేస్తున్నామని తెలిపారు రెవిన్యూ పరంగా కానీ ప్రజాభిన్నతులను ఆయా శాఖలకు బదులా ఇస్తామని తెలిపారు రైల్వే కోడూరు మండలంలో పలు రకాల వ్యక్తులు వస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజశేఖర్ వీఆర్వోలు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ విద్యార్థుల సమస్యలపై నిరంతరాయంగా పోరాటాలు సాగిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మాధవ తెలిపారు సోమవారం రైల్వే కోడూరు జూనియర్ కళాశాల ఆవరణంలో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ జెండాన్ ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 1936లో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు బ్రిటిష్ సామ్రాజ్యవాదులను సమాధి కట్టడం కోసం నాటి నుంచి నేటి వరకు దేశాన్ని ప్రగతివైపు అగ్రభాగాన నిలవడానికి ఏఐఎస్ఎఫ్ అనేక పోరాటాలు సాగించిందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ ఏరియా కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మండల కార్యదర్శి దార రాజశేఖర్ కార్యదర్శి వినయ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షులు ప్రసాద్ డి హెచ్ పి ఎస్ మండల కార్యదర్శి తేజ, నాయకులు రాజా, నవదీప్, వీరేంద్ర, బాలేశ్వర్, మంజునాథ్, గాయత్రి, మానస, పూజ, మరియు తదితరులు పాల్గొన్నారు

# అమ్మకు వందనం ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే అమలు చేయాలి

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్** అమ్మకు వందనమును ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మాత్రమే అమలు చేయాలని రాయలసీమ విద్యార్థి పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్యం హేమంత్‌కుమార్ తెలిపారు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్ పుస్తకాలు మధ్యాహ్న భోజనాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు అందువల్ల అమ్మకు వందనములు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు మాత్రం ఇవ్వాలని ప్రవేట్ పాఠశాలకు వర్తించకుండా చేయాలని డిమాండ్ చేశారు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అమ్మకు వందనం పథకాన్ని అమలు చేస్తే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పడిపోయి పాఠశాలలు మూతపడే అవకాశం మెండుగా ఉన్నాయన్నారు కాబట్టి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు మాత్రమే అమ్మకు వందనం పథకాన్ని ఇవ్వాలని కోరారు

# తమ భూమిని ఇతరులకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు

## మదనపల్లె సబ్ కలెక్టరుకు గట్టు గ్రామ బాధితులు వినతి



మదనపల్లె,మేజర్ న్యూస్ : బి.కొత్తకోట మండలం, గట్టు గ్రామం, మొటుకుపల్లి పంచాయతీకి చెందిన తాము 30 ఏళ్ల క్రితం గట్టు గ్రామానికి చెందిన ఆలూరీ నరసింహరావు కొనుగోలు చేశా మని, వారు అభూములకు ఎలాం టి హక్కు పత్రాలు రాసివ్వకపోగా తిరిగి అ భూములు కాజేయడానికి అయన కుమారులు సుబ్రహ్మణ్యం,సుధాకర్ బాబు, విజయ్ కుమార్ ఇతరు లకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కర వేదిక నందు సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్‌కు వినతిపత్రాలు అందజేశారు. అలాగే న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బాధితుడు టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది వై.శివ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ల్యాండ్ సీలింగ్ క్రింద తాము సాగుచేసుకొంటున్న భూమినే తనకు ప్రభుత్వం తిరిగి పట్టా ఇవ్వడం జరిగిందన్నారు. అభూమిలో బోరు వేసుకొని, పంచా యతీ అనుమతితో ఇంటి నిర్మాణం చేసుకొని జీవనం సాగిస్తుంటే వైకాపా నాయకులు సుబ్రహ్మణ్యం భూకబ్జాల్లో భాగంగా ఇబ్బందులు పెడు తున్నారని, దీనిపై విచారించి న్యాయం చేయాలని కోరారు. బాధితులు మాట్లా డుతూ 30 ఏళ్ల క్రితం తామంతా ఆలూరీ నరసింహరావు వద్ద భూములు కొనుగోలు చేయడం జరిగిందని మొర పెట్టుకొన్నారు. అప్పట్లో సాగుకు పనికి రాని బంజరు భూములను తాము కష్టపడి అభివృద్ధి చేసుకొంటే తిరిగి తాము అనుభవిస్తున్న భూములకు హక్కుపత్రాలులు రాసివ్వక పోగా, పాసుబుక్‌లు లేవని, దింతో ఇతరులకు అమ్మడానికి ప్రయత్నిస్తున్నట్లు వదంతులు రావడంతో న్యాయం కోసం సబ్ కలెక్టరును కలుసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. తమకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపి ఆ భూమికి సర్వ హక్కులు కల్పించి, పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కెవికె స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

## కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల

**కలికిరి మేజర్ న్యూస్ :** కెవికె స్వర్ణోత్సవ వేడుకల్లో రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల తెలిపారు. కెవికెల స్వర్ణోత్సవ వేడుకలు దేశంలో మొట్ట మొదటి కృషి విజ్ఞాన కేంద్రంను అఖిల భారత వ్యవసాయ పరిశోధన మండలి పాండిచ్చేరిలో 1974లో ప్రారంభించిందని, తదుపరి కెవికె లను విస్తరించి ప్రస్తుతం దేశంలో 731 కెవికెలు ఐ.సి.ఏ.ఆర్ ఆధ్వర్యంలో రైతాంగానికి సేవలు అందిస్తున్నాయని తెలిపారు. కెవికెలు ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అఖిల భారత వ్యవసాయ పరిశోధన మండలి “టార్చ్- రిలే” కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఈ టార్చ్- రిలే కెవికె శాస్త్రవేత్తల బృందం వ్యవసాయ రంగంలో అందించిన సేవలకు ప్రతీకగా 11 అటారి జోనులను కలుపుకుంటూ ఢిల్లీకి చేరనుందని ఆమె తెలిపారు. ఆగస్టు 13 వ తేదీన టార్చ్- రిలే కెవికె పెరియవరం నుంచి కెవికె, కలికిరి కి చేరనుందని ఈ సందర్భంగా కెవికె కలికిరి నందు 14వ తేదీన రైతులకు శిక్షణా కార్యక్రమాలు మరియు వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# సమిష్టి కృషితో పట్టణంలో నేరాల నియంత్రణకు చర్యలు

## హొటల్స్ అండ్ లాడ్జ్ అసోసియేషన్ సభ్యులతో వన్‌టౌన్ సీఐ వెల్లడి



**మదనపల్లె, మేజర్ న్యూస్ :** సమిష్టి కృషితో మదనపల్లె పట్టణంలో నేరాలు నియంత్రణకు చర్యలు చేపడతామని హొటల్స్ అండ్ లాడ్జ్ అసోసియేషన్ సభ్యులతో వన్‌టౌన్ సిఐ చాంద్ బాషా స్పష్టం చేశారు. ఇటీవల సిఐగా బాధ్య తలు చేపట్టిన చాంద్ బాషాను సోమవారం మదనపల్లె హొటల్స్ అండ్ లాడ్జ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీకృష్ణ మార్వారి శశిధర్ రావు, అధ్యక్షులు విజయలక్ష్మి భాస్కర్, రోజాలాడ్జి నాగభూషణం రెడ్డి, జేఎన్ఆర్ గ్రాండ్ జయ నారాయణ రెడ్డి,శ్రీనివాస లాడ్జ్ శ్రీనివాసులు, వివిఎస్ఆర్ గ్రాండ్ సుధాకర్ రెడ్డి,అక్షయ రెస్టారెంట్ గిరి,గణేష్ లాడ్జ్ రమేష్,రాజ్ భవన్ రాజా, ఎస్.వి ప్రసన్న, నరసింహ లాడ్జ్ వంశీ, సెవెన్ హిల్స్‌లాడ్జ్ శ్రీనివాసులు, రెడ్డిశేఖర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగం గా సీఐకి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ లాడ్జిల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, లాడ్జిలకు వచ్చి పోయే వారి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. లాడ్జిలలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమను సంప్రదించాలన్నారు. అనంతరం లాడ్జి అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ సీఐ చాంద్‌బాషా ఎంతో సమర్థవంతమైన పోలీస్ అధికారి అని కితాబునిచ్చారు. ఆయన వన్‌టౌన్ సిఐగా రావడం శుభసూచకమన్నారు. లాడ్జిల నిర్వహణలో పోలీస్‌శాఖ సహకారం తీసుకుంటామని తెలిపారు.

# వేలంపాట ద్వారా పంచాయతీకి రూ 20 లక్షలు ఆదాయం

**పీలేరు మేజర్ న్యూస్** పీలేరు మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో సోమవారం జరిగిన వేలంపాటల ద్వారా 19,85,700 ఆదాయం వచ్చింది. ఈ దినం నుండి ఏడు నెలల గడువుతో వేలం పాటలు జరిగాయి. పంచాయతీ పరిధిలో ఉన్న 30 రూముల ద్వారా 9,38,700, వారపు సొంత వేలం ద్వారా 10,47000 రూపాయల ఆదాయం వచ్చింది. గత సంవత్సరం పంచాయతీ పరిధిలోని వారపు సంత దినసరి కూరగాయలు ప్రైవేట్ వాహనాలు జంతు వధశాలసంబంధించి వేలంపాట లేకుండా ఎంపీ మిథున్ రెడ్డి తన సొంత డబ్బులు పంచాయతీకి చెల్లించారు. ఈ వేలం పాటలను ఈ ఓపిఆర్‌డి జయమ్మ, కార్యదర్శి గురు మోహన్, సర్పంచ్ షేక్ జీనత్ షఫీ నిర్వహించారు.

# విద్యార్థులకు సౌకర్యాలతో కూడిన విద్య కల్పించాలి

## జడ్జి ఫైజున్నిసా



రామాపురం మేజర్ న్యూస్: విద్యా ర్థు లకుమంచి సౌకర్యాలతో కూడిన విద్యను కల్పించాలని లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్‌జడ్జి ఎస్.కె ఫైజున్నిసా అన్నారు సోమవారం ఆమె ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు రామాపురం బిసి కాలనీ వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంను ఆకస్మిక తనిఖీ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంను కలియ తిరిగి బిల్డింగ్స్‌పిల్లలకు నివాసయోగ్యంగా ఉన్నాయా లేవా అని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడినారు. అనంతరం ప్రిన్సిపాల్ తోటి బోధనా, బోధనేతర సిబ్బందితో మాట్లాడి విద్యార్థులకు ఉన్న సౌకర్యాల గురించి ఆరా తీసి విద్యార్థులకు మంచి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

# అమ్మో పార్నపల్లి బస్టాండాలో దొంగలు

**లింగాల మేజర్ న్యూస్:** పులి వెందుల పార్నపల్లి బస్టాండ్ లో ఓ మహిళ పర్సు నుంచి 5వేల రూపాయలు (చోరీ చేసిన) దొంగ. ఇటీవల కాలంలో దాదాపు 10 కి పైన ఈ ప్రాంతంలో దొంగతనం చేసినట్టు స్థానికుల సమాచారం. లింగాలకు చెందిన ఒక వ్యక్తి నుంచి వరుసగా 3 సెల్ ఫోన్లు, లక్ష రూపాయల నగదు వేర్వేరు సమయాల్లో దోచుకెళ్లిన దొంగలు. పార్నపల్లి వైపు వెళ్లే ప్రయాణీకులను టార్గెట్ చేసి దోచు కుంటున్న వైనం. లింగాల మండలం వ్యాప్తంగా నాలుగు గ్రామాలకు ఒక చోటైన తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చి ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠిన చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని స్థానికులు కోరుకుంటున్నారు.

# వర్షపునీరు, మురుగునీటితో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడండి

## మున్సిపల్ అధికారులకు షాజహాన్ బాషా ఆదేశం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భారీగా వర్షాలు కురిసినప్పుడు పట్టణంలో వర్షపునీరు,మురుగునీరు రోడ్డుపై ప్రవహించడం ద్వారా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,ఆ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు.మదనపల్లిలో సోమవారం తెల్లవారుజామున 60.2 మిల్లిమీటర్లు వర్షం కురిసింది.దీంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు,మురుగునీటితో కలసి రోడ్లుపై ప్రవహించాయి. దీనివల్ల లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోనవలసి వచ్చింది.అంతే కాకుండా మురుగు నీటికాలువల్లోని మురుగు నీరు అక్కడక్కడ ప్రధాన మార్గాలపైకి రావడంతో రాకపోకలు సాగించడానికి ప్రజలు,వాహన వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా భారీ వర్షానికి సమస్యాత్మక ప్రదేశాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారు.అలాగే స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా తాత్కాలికంగా యుద్ధ ప్రాతిపదికన మమ్మర చర్యలకు ఆదేశించారు.ఇందులో భాగంగా శేషప్పతోట, ప్రశాంత్ నగర్, కృష్ణానగర్, సత్యసాయి నగర్, ఎన్టీఆర్ సర్కిల్, బెంగుళూరు రోడ్డు ప్రాంతాలలో పర్యటించారు.ముఖ్యంగా శ్రీకృష్ణ కళ్యాణ మండపం ఎదురుగా జెసిబి సాయంతో మురుగునీరును తొలగించే కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు.ఆయా ప్రాంతాలలో సహాయక చర్యలు ముమ్మరం చేసేలా మున్సిపల్ కమిషనర్ ప్రమీల,సచివాలయ ఉద్యోగులు, పారిశుద్ధ్య సిబ్బందికి ఆదేశించారు.దీనిపై పురప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ గ్రూప్స్ అధినేత మార్పురి శశిధర్ రావు,సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి,కౌన్సిలర్ మార్పురి నాగార్జున బాబు,నాగూర్ వలి, తమ్మిశెట్టి రామకృష్ణ,బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకట్రమణా రెడ్డి, జెసిబి వేణు, జోళపాలెం దేవేంద్ర, దుబ్బిగాళ్ల భాస్కర్, బాబా టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీలేరు ఎస్సైలుగా మల్లికార్జున్ రెడ్డి, బాలకృష్ణ

**పీలేరు మేజర్ న్యూస్** పీలేరు ఎస్సైలుగా పీలేరు మొదటి ఎస్సైగా మల్లికార్జున్ రెడ్డి, రెండో ఎస్ఐగా బాలకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ నిబంధనలను పరిరక్షిస్తామని, ఆటో డ్రైవర్ల ఎక్కడపడితే అక్కడ ఆటోలను నిలపకుండా కట్టుదిట్టమై చర్యలు తీసుకుంటామని, ప్రతి ప్రవేట్ స్కూల్లో వాహనాలు నడిపే బస్సు డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా బస్సులు నడపాలని, అతివేగంగా బస్సులను నడప రాదని స్కూలుకు ఆలస్యం అవుతుందని అతివేగంగా వెళ్లి ప్రమాదాలకు గురి కాకుండా చూస్తామని, జూదాలు, దొంగతనాలు అరికట్టుటకు తమ సిబ్బందితో కలిసి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

# ఎండిఓగా బాధ్యతలు చేపట్టిన మల్లేశ్వరి

**వీరబల్లి, మేజర్ న్యూస్** వీరబల్లి ఎంపీడీవోగా మల్లేశ్వరి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో ఇక్కడ ఎంపీడీవోగా పని చేస్తూ ఎన్నికల ముందు ఎన్నికల విషయంపై కర్నూలు జిల్లాకు బదిలీ కావడం జరిగింది. అనంతరం ఆమె తిరిగి మాత్ర మండలానికి రావడం జరిగింది.



# 13 నుండి 15 వరకు 'హర్ ఘర్ తిరంగా' ను విజయవంతం చేయాలి

## పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి, బీజీపీ కడపజిల్లా అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డి

## 'ప్రతి ఒక్కరు ఇంటిపై జాతీయ జెండా ఎగర వేయాలి

పులివెందుల మేజర్ న్యూస్ : హర్ ఘర్ తిరంగా' ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునందుకొని సోమవారం పులివెందుల మున్సిపాలిటీ నందు హర్ ఘర్ తీరంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈనెల 13 నుండి 15వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ఎన్డీయే కూటమి నాయకులు మారెడ్డి జయ భరత్ రెడ్డి , బీజేపీ కడపజిల్లా అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డి పులివెందుల ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు త్రివర్ణ పతాకంతో దిగిన సెల్ఫీలను హర్ ఘర్ తిరంగా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా మారెడ్డి జయ భరత్ రెడ్డి మాట్లాడుతూ 'హర్ ఘర్ తిరంగా' ప్రచారం రెండేళ్లలో జాతీయ ఉద్యమంగా మారిందని అన్నారు.లి ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు




# నవోదయకు 9వ తరగతి విద్యార్థిని ఎంపిక



**సుండుపల్లె మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పల్లం రుషశ్విని నవోదయ కు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయుడు జయన్న తెలిపారు.రాజంపేటలోని నవోదయ విద్యాలయానికి ఎంట్రన్స్‌లో చక్కని ప్రతిభ కనబరిచి ఎంపిక కావడం పట్ల విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు. బాగా చదివి ఉన్నత శిఖరాల ను అధిరోహించాలని ఆశీర్వదించారు. బాగా చదివించాలని తల్లిదండ్రులను సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరమణ, హరికుమార్,అబూబకర్, పల్లం నాగేంద్ర,దేవలా నాయక్ పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

బాధితుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మాధవిరెడ్డి



కడప ఐటిఐ, మేజర్‌న్యూస్: కడప నగరంలో సోమవారం ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది.ఈ క్రమంలో ద్వారక నగర్‌లో ఎమ్మెల్యే మధవిరెడ్డి నివాసం నందు ప్రజలు సమస్యలు చెప్పుకొనేందుకు వచ్చారని నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నానని కడప ఎమ్మెల్యే మధవిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు ,భూ కబ్జాలు మీద ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయని కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి అన్నారు. ప్రజలతో మమేకం అయ్యి వారిని ఆప్యాయంగా గా పలకరిస్తూ వారి సమస్యలు అక్కడి అక్కడే పరిష్కారం చేస్తున్నారు. ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారం చేస్తుండటంతో ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. అదేశాలు మేరకు నగరంలోని ఎమ్మెల్యే మాధవి రెడ్డి నివాసం దగ్గర ప్రజాదర్భార్ నిర్వహించామన్నారు.

# రైతులకు సాగునీటిని విడుదల చేయండి

## కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం లోని రైతులకు సాగునీటిని విడుదల చేయాలని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నీటి పారుదల శాఖ సి.ఈ మల్లికార్జున రెడ్డికి సూచించారు. సోమవారం ఆయన సి.ఈ మల్లి కార్జున రెడ్డికి ఫోన్ ద్వారా తెలు పుతూ నియోజక వర్గంలో త్రీవ వర్షాభావ పరిస్థితుల వలన భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయాయన్నారు. దీంతో రైతన్నలు త్రీవ ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. పంట పొలాల్లోని బోర్లలో కూడా నీరు అడుగంటిపో వడం జరిగిందన్నారు. బోర్ల ద్వారా నీటి కోసం వెయ్యి అడుగుల మేర బోర్లు వేసిన నీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుత పరిస్థితులోచిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో 3.5 టిఎంసి నీరు నిల్వ ఉందన్నారు. వెంటనే ఆ నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిత్రావతి నుంచి నీరు విడుదల చేయడం ద్వారా ఈ ప్రాంతంలోని అరటి, చీనీ, ఇతర పంటలు పండించే రైతన్నలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కావున వెంటనే చిత్రావతి నుంచి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులకు సూచించడం జరిగింది.

# బంగారు పతకాలను సాధించిన శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థులు



సిద్ధవటం, మేజర్ న్యూస్ సిద్ధవటం సాయి హైస్కూల్ విద్యార్థులు టెంపుల్ ఆఫ్ అకాడమీ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వ హించిన ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సౌత్ జోన్ ఛాంపియన్ 2024 సంవత్సరం కరాటి పోటీలలో సిద్ధవటం శ్రీ సాయి హైస్కూల్ విద్యా ర్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కరాటి పోటీల్లో ఆరు మంది బంగారు పతకాలను సాధించినట్లు కరెస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటి మాస్టర్ కృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్నారని ఈ బహుమతులను టెంపుల్ ఆఫ్ స్టోర్స్ అకాడమీ అధ్యక్షురాలు శ్రీమతి గీత గారు, జనరల్ సెక్రెటరీ విజయ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా బంగారు పథకాలు మా విద్యార్థులు అందుకున్నారని పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపల్ రేవతి దేవి, పాఠశాల సిబ్బంది అభినందించామని అన్నారు పట్టుదల కృషి ఉంటే విద్యార్థులు ఎంతో ఉన్నతమైన స్థాయికి ఎదుగుతారని ఆయన అన్నారు విద్యార్థుల నైపుణ్యత వెలికి తీయడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని ఆయన అన్నారు.

## నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**నిమ్మనపల్లె మేజర్ న్యూస్:** నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు నిమ్మనపల్లె ఎస్సై లోకేశ్ రెడ్డి తెలిపారు. వెంగం వారిపల్లె పంచాయతీకు చెందిన వెంగమారి పల్లి గ్రామానికి చెందిన కృష్ణప్ప అక్రమంగా 20 లీటర్ల నాటుసారాను వెంగం వారి పల్లి సమీపాన ఒక చింత చెట్టు కింద విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడులు చేశారు. ఇందులో భాగంగా నిందితుడిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించండి

### ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి



**రామాపురం మేజర్ న్యూస్** గ్రామాల అభివృద్ధికి ప్రతి సర్పంచ్ ఆయా గ్రామాల కార్యదర్శులు సహకరించాలని ఎంపీడీవో ఎస్ రెడ్డి అన్నారు స్థానిక ఎంపీ డీవో సభ వనంలో సర్పంచ్లకు పంచాయతీ కార్యదర్శులకు సోమవారం శిక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామాల్లో తాగునీరు ముదినేటి కాలువలు గుంతలు అటువంటి వాటిపై దృష్టి పెట్టి అవసరమైన చోట గ్రామ సర్పంచులు కార్యదర్శి వాటి పరిష్కా రానికి చేపట్టాలన్నారు పంచాయతీ సర్పంచ్లకు సంబంధిం చిన విధి విధానా లు గురించి వారికి వివరించారు. వీధిలైట్లు అటువంటి వాటిపై దృష్టి పెట్టాల న్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి ఉషారాణి. గ్రామ సర్పంచ ల సంఘం అధ్యక్షుడు అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి. మున్నీరు. ధనలక్ష్మి సరోజమ్మ. మాదరాసు రత్నమ్మ. మున్నీరుభాష. ఆంజనేయులు. వెంకటరెడ్డి కార్యదర్శులు పాల్గొన్నారు.

## వరి పంటకు తెగులు ... రైతు బెంబేలు



**వీరబల్లి, మేజర్ న్యూస్** వరి పంట మొదలు పంట చేతికొచ్చి విక్రయించే వరకు రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. అకాల వర్షాలు మరియు చీడపీడల తెగులు దిగుబడిపై ప్రభావతం చూపుతున్న అన్నదాత మాత్రం రెక్కల కష్టాన్ని నమ్ముకుని. భూమిని నమ్ముకుని. మండల పరిధిలో వరి సాగు అధికంగా వేయడం జరిగినది. కానీ వరి పొట్ట కొచ్చే సమయానికి దోమ పోటు. ఇతర తెగుళ్లతో దిగుబడిపై రైతులు ఆశలు వదులుకుంటున్నారు. అదేవిధంగా వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల తెగుళ్లు పెరుగుతున్నాయని. రైతులు అంచనా వేస్తున్నారు. అందులకు రైతులు మాత్రం పంట చేతికి వస్తుందా అనే ఆందోళనలో ఉన్నారు. మరోవైపు తెగుళ్ల నివారణతో రైతులకు అదనపు భారం తప్పడం లేదు కనీసం అధికారుల స్పందించి సలహాలు సైతం అందజేయాలని రైతులు విన్నవించుకుంటున్నారు.

## కార్మికులపై రాజకీయ వేధింపులు తగదు



**రాజంపేట, మేజర్ న్యూస్:** కార్మికులపై వేధింపు చర్యలు తగదని ఏఐటి యూసి నాయకులు అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపుమేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాజంపేట ఎమ్మార్వో మహబూబ్ చాంద్కి సోమవారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంవత్సరాల నుండి అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లు అతి తక్కువ వేతనంతో పని చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలన్నారు.

## దళిత మహిళను చితకబాదిన హోటల్ యజమాని



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్** జీతం అడిగినందుకు రూములో వేసి దళిత మహిళను చితకబాది గాయపరిచిన సంఘటన సోమవారం మండలంలోని అనంతరాజుపేటలో జరిగింది. బాధితురాలు కథనం మేరకు రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేటలో ఒక హోటల్లో దళిత మహిళ సుంకేసుల పావని పనిచేస్తుంది. మూడు నెలల నుంచి హోటల్ యజమాని జీతం ఇవ్వ లేదని పావని నిలదీసింది దీంతో హోటల్ యజమాని బాధితురాలని ఒక గదిలో వేసి తలుపులు మూసి విచక్షణ రహితంగా దాడి చేసి గాయ పరి చిందని బాధితురాలు పావని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. జీతం ఇవ్వకుంటే ఇంట్లో జరుగుబాటు ఎలా చేసుకోవాలని హోటల్ యజమానికి విన్నవించుకున్న పట్టించుకోకుండా జీతం అడిగినందుకు దాడి చేయడం ఎంతవరకు సబబు అని బాధితురాలు వాపోయింది. ఈ మేరకు యజమానిపై తగు చర్యలు తీసుకోవాలని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఉండాలి



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఒంటిమిట్ట బస్టాండ్ లో మండల బిజెపి అధ్యక్షుడు బాలరాజు. శివరాజ్ ఆధ్వర్యంలో సోమవారం మండల బిజెపి కార్యకర్తలు స్వాతంత్ర దినోత్సవం పై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం రోజు మండలంలోని ప్రతి ఇంటి పైన త్రివర్ణ పతాకం ఏర్పాటు చేసే విధంగా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరడం జరిగింది. పౌరులలో దేశభక్తి కలిగి ఉండే విధంగా కార్యక్రమాలు చేయాలన్నాడు. త్రివర్ణ పతాకాన్ని చేత పట్టుకొని ర్యాలీ నిర్వహించాలన్నాడు. యువ మోర్చా ఆధ్వర్యంలో పైకు ర్యాలీలు ఏర్పాటు చేయాలన్నారు. స్వతంత్రం కోసం ప్రాణార్పణ చేసిన అమరవీరులను గుర్తు చేసుకుంటూ వారి చరిత్రను గ్రామాల్లో తెలియజేయాలన్నాడు. స్వాతంత్రం ద్వారా మనము పొందుతున్న ఫలితాల గురించి వివరించాలన్నాడు. దేశ చరిత్రపై ఉపన్యాసాలు చేయాలన్నారు. ఆగస్టు 15వ తేదీన సిద్ధవటం లో త్రివర్ణ పతాక ఆవిష్కరణకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నాడు. కావున ప్రతి ఒక్కరూ పై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్బరాజు, కొండయ్య, గురుజీ వర్మ, ప్రతాప్ రెడ్డి, రామయ్య, రాజు ,భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాలను పరిశీలించిన జూనియర్ సివిల్ జడ్జి



బ్రహ్మంగారిమఠం, మేజర్న్యూస్: హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కోర్టు సూచన మేరకు లీగల్ సర్వీస్ కమిటీ కోర్టు భవనములు బద్వేల్ జూనియర్ సివిల్ జడ్జి బి గాయత్రి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలను అక్కడ ఉండే వంటశాల ఆహారం బాత్రూంలో బిల్డింగ్ కండిషన్ పరిశీలించారు. ప్రిన్సిపల్ అనూష కు పలు సూచనలు ఇచ్చారు. న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేసి బాలికల భవిష్యత్తు సూచనలు విషయాలు తెలియజేశారు మంచి విద్యాబుద్ధులతో ఉత్తీర్ణత చెంది బావి తరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు.

## పనిసర్దుబాటు ప్రక్రియను బహిష్కరిస్తున్నాం

### ఫ్యాప్టో రాష్ట్రనేత పి.రమణారెడ్డి




కలసపాడు మేజర్న్యూస్ : ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ చాలా అసంబద్ధాలతో లోపభూయిష్టంగా ఉన్నందున ఉపాధ్యాయ సంఘాలుగా సర్దుబాటును బహిష్కరిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) రాష్ట్రనేత పి.రమణారెడ్డి తెలిపారు. సోమవారం కలసపాడులోని మండలవిద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద నిరసన చేపట్టి,ఎంఇవోలు పి.ఎం.ప్రేమ సాగర్,ఎస్.మస్తాన్ వలి లకు వినతిపత్రం అందజేసిన తదనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ, రకరకాల ప్రయోగాలకు విద్యారంగాన్ని వేదికగా మార్చి,ప్రభుత్వ విద్యారంగం నష్టపోయేలా చేస్తున్నారన్నారు. ఈమధ్య జరిగిన చర్చలలో ఉపాధ్యాయ సంఘాలుగా చెప్పినటువంటి ఏ అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, ఏకపక్షంగా రాష్ట్ర విద్యాశాఖ ఈ ప్రక్రియను అత్యవసరంగా చేపడుతుంది.కావున దీన్ని నిరసిస్తూ ఈరోజు జరిగే కౌన్సిలింగ్ ని బహిష్కరిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి జీఓ 117 ను రద్దు చేయాలని, జిఓ 53 ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.పదోన్నతులు నిర్వహించిన తదుపరి మాత్రమే సర్దుబాటు చేయాలన్నారు. ఫ్యాప్టో మండలనాయకులు సి.వెంకటరెడ్డి, కె.క్రిష్ణారెడ్డి,బి.ఎన్.వి.ప్రసాద్ లు మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు పూర్తి అయినప్పటికీ నిర్వహణగ్రాంట్లు మంజూరు చేయకపోవడం అన్యాయమన్నారు. పెండింగులో ఉన్న పీఆర్సీ,డి.ఎ, సరెండర్ లీవు బకాయిలను చెల్లించాలన్నారు. అవసరమైన చోట విద్యావాలంటీర్లను నియమించాలని ముఖ్యమంత్రి చెప్పిన విషయంపై దృష్టిసారించకపోవడం సమంజసంగా లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు శేఖర్ బాబు, బాలజోజి,ఎస్వీ. సత్యనారాయణ, కె.వి.సత్యనారాయణ, కె.శ్రీనివాసులు, శివారెడ్డి, బాలరాజునాయక్, కిరణ్ కుమార్,విజయభాస్కర్ రెడ్డి, బాలచెన్నయ్య,గురుప్రసాద్,రామక్రిష్ణారెడ్డి,మస్తాన్,తిరుపతిరెడ్డి,గురయ్య,వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ వాహనాలను ఉపయోగించాలి



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: స్వచ్ఛ భారత్ కోసం కొనుగోలు చేసిన వాహనాలను ఉపయోగించాలని డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి కె.మునెయ్య కోరారు దానికి సంబంధించి సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని సభా భవనం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా అధికారి ఆనం ద్నాయక్కి మునెయ్య వినతి పత్రం అందజేశారు ప్రజాధనం దుర్వినియోగం కాకుండా స్వచ్ఛభారత్ కింద కొనుగోలు చేసిన విలువైన వెహికల్స్ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వెంటనే పంపిణీ చేయాలని చెప్పారు ఇప్పటికైనా స్వచ్ఛ భారత్ పట్ల నిర్లక్ష్యం విడాలని వారు కోరారు.

## పూడికతీత పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్న్యూస్: స్థానిక మున్సిపాలిటీ పరిధిలో పూడికతీత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి పేర్కొన్నారు.. సోమవారం ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రఘునాధరెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, శానిటేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో రోడ్డుపై నిలిచిపోతున్న వర్షపునీరును లేకుండా చేసి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చేయాలని ప్రధాన మురికి కాలువల నందు పూడిక తీసే పనులు త్వరతరగతిన ప్రారంభించాలని ఆదేశించారు. పారిశుధ్యాన్ని మెరుగుపరచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు.

# పారిశుధ్య పనులలో జాప్యం వద్దు

## అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం

కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: పారిశుద్ధ్య పనులను జాప్యం చేయవద్దని కడప నగరం అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం పేర్కొన్నారు. కడప నగరంలో సోమవారం ఆయన మార్నింగ్ విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన నాగరాజుపేట, ఓల్డ్ బస్టాండ్, పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ప్రాంతాలను ఇంజనీరింగ్ విభాగ అధికారులు మరియు శానిటేషన్ విభాగా అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా నాగరాజు పేట నందు పరిశుద్ధ కార్మికుల హాజరు పట్టికలో పరిశీలిస్తూ శానిటేషన్ సెక్రటరీలో వారు వీధుల నందు ఎటువంటి జాప్యం చేయరాదని పారిశుద్ధ్య కార్మికులతో వారికి కేటాయించిన సమయానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటూ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సానిటరీ ఇన్స్పెక్టర్లకు కేటాయించినటువంటి ఐడీ కార్డ్స్ మరియు బ్యాచ్ లను తప్పనిసరిగా ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు వారికి ఎటువంటి సమస్యలు ఉండినచో వారి దృష్టికి తీసుకురావాల్సిందిగా సూచించారు. ఓల్డ్ బస్టాండ్ వద్ద నిర్మిస్తున్నటువంటి అన్నా క్యాంటీన్ యొక్క పనులను పరిశీలనలో భాగంగా నాణ్యత లోపాలు లేకుండా పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి ప్రణాళిక ప్రకారము అన్నా క్యాంటీన్ ను సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని. వాటి పనులందు ఎటువంటి జాప్యం ఉండరాదని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారికి ఆదేశించారు. పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓల్డ్ బస్టాండ్ వద్ద ఉన్నటువంటి అన్నా క్యాంటీన్ వాటికి కేటాయించిన తేదీ నాటికి పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. అనంతరం స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పీరియడ్ గ్రౌండ్ నందు చేయవలసిన పనుల గురించి శానిటేషన్ విభాగా అధికారులు మరియు ఇంజనీరింగ్ విభాగ అధికారులతో పరిశీలించారు. గ్రౌండ్



ప్రారంభమంతయు కూడా శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. శుభ్రం చేసిన అనంతరం బ్లీచింగ్ ద్వారా మార్గాన్ని ఏర్పాటుచే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ యొక్క కార్యక్రమంలో ఎటువంటి జాప్యం ఉండరాదని అధికారులకు ఆదేశించారు. ప్రేయర్ గ్రౌండ్ కొచ్చు ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగునీరు మరియు అల్పాహారాలు విషయం నందు ఎటువంటి నిర్లక్ష్య వైఖరి ఉండకూడదని ఇంజనీర్ విభాగ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ మరియు అదనపు కమిషనర్ కే రాకేష్ చంద్రం గారు, ఎస్సీ రత్నాల రాజు గారు, ఎంహెచ్ఓ చంద్రశేఖర్ గారు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా




తొండూరు, మేజర్‌న్యూస్ : మండలోని ప్రజలకు సేవ చేసేందుకు తమ శక్తి వంచన లేకుండా చేస్తానని తొండూరు మండల తాహసిల్దార్ బి రామ చంద్రుడు అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తొండూరు మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకోని రావాలన్నార్రు అందరి సహకారంతో మండలానికి గుర్తింపు తెస్తానని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ పి రామకృష్ణారెడ్డి వీఆర్వోలు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతిలకు బాసటగా నిలవాలి : ఎంపీడీవో



రాజుపాళెం,మేజర్ న్యూస్: గ్రామ పంచాయతిపాలనపై అవగాహన పెంచుకొని ప్రజలకు మెరుగైన వసతులు సమకూర్చడంలో సర్పంచులు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో షాకిర్ అలీ ఖాన్ సూచించారు. సోమవారం మండల పరిషత్ సభ భవనంలోగ్రామపంచాయతిల పరిపాలనపై సర్పంచులు,పంచాయతి కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యని మెరుగుపరిచి గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు వీది దీపాల నిర్వహణ చెత్త నుండి సంపదను సృష్టించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు గ్రామ పంచాయతికి ఉన్న వనరుల, నిధులతో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రణాళికలను రూపొం దించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామ పంచాయతిల సర్పంచులు ,పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

# మండల ఎంపీడీవోగా వెంగమునిరెడ్డి



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: బ్రహ్మంగారి మఠం మండల నూతన ఎంపీడీవో వెంగముని రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను మండల ప్రత్యేక అధికారి, టీ. నరసింహారెడ్డి, డి. మల్లికార్జునరావు, ఏ.ఓ.డి.,జాన్ కెన్నడి, అధికారి, పంచాయతీ కార్యదర్శులు ఆఫీస్ సిబ్బంది పూలమాల,శాలువాతో ఘనంగా సత్కరించినారు.

# జాతీయ గ్రంథాలయ దినోత్సవం

కమలాపురం మేజర్ న్యూస్ : కమలాపురంలోని డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది, ప్రతి సంవత్సరం ఆగస్టు 12వ తేదీ గ్రంథాలయ పితామహుడైన ఎస్.ఆర్. రంగనాథన్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విధిగా గ్రంథాలయాలను సందర్శించాలని అక్కడ ఉన్న అమూల్యమైన పుస్తకాలను చదవడం ద్వారా మన ఆలోచన శక్తిని, విజ్ఞానాన్ని మరింత మెరుగుపరుచుకోవచ్చని తెలియజేశారు, అలాగే మీ దగ్గర ఉన్న మీకు అవసరం లేని పుస్తకాలు గ్రంధాలయాలకు ఇవ్వడం ద్వారా మీ వంతు సామాజిక సేవ చేసిన వారు అవుతారని అన్నారు, గ్రంథాలయ అధికారిని విజయభారతి మాట్లాడుతూ గ్రంథాలయాల కోసం ఎస్. ఆర్. రంగనాథన్ చేసిన కృషి సేవ ప్రశంసనీయమైనదని కొనియాడారు, విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలన్నారు, ఎస్ ఆర్. రంగనాథన్ లైబ్రేరియన్ గా గ్రంధాలయ వ్యవస్థకు ఎనలేని సేవ చేశారు, ఈ కారణం చేతనే ఆయన పుట్టిన రోజును జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు, ఈ సందర్భంగా గ్రంథాలయాల విశిష్టత, గ్రంథాలయాల ఆవశ్యకత గురించి విద్యార్థులకు తెలిసే విధంగా క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలైన శ్రీ సాయిధ, పి. తులసి, ఎస్.హర్షద్, ఎస్. హుస్సేన్, ఎస్ .ఎస్. ముస్కాన్ విద్యార్థులకు గ్రంథాలయ బాధ్యులు విజయభారతి , ప్రిన్సిపాల్ డా. వినోద్ కుమార్ ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అటెండర్ రవి కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.అశోక్ కుమార్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : విద్యుత్ కోతలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న పులివెందులలోని ఉలిమెళ్ళ రోడ్డులోని ప్రజలు. సాయంత్రం 5 గంటల నుంచి 7 వరకు దాదాపు 10 సార్లు పోతూ వస్తోందని..ఇలా అయితే ఫ్రిజ్‌లు, టీవీలు, ఇలా ఎలెక్ట్రానిక్ వస్తువులు పాడైపోయి నష్టానికి గురవుతామని ఎందుకు ఇంత అలస్యమని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్సార్ రంగనాథన్‌కు ఘననివాళి



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: ఎస్.ఆర్ రంగనాథన్ లైబ్రరీ సైన్స్ రంగంలో దూరదృష్టి గల మార్గద ర్శకుడని లైబ్రరీల నిర్వహణ, సమాచార సేవలను వేగంగా చదువరులకు అందించటంలో ఆ సంస్థలను విప్లవాత్మకంగా మార్చి వేయటంలోనూ ఆధునిక గ్రంథా లయ పద్దతులను తీర్చిదిద్దటం లోనూ ఆయన రచనలు పునాదిగా నిలిచాయి అని డాక్టర్ వైయస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యునివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ ఎన్. రాజేష్ కుమార్ రెడ్డి అన్నారు.ఎస్.ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని డాక్టర్ వైయస్ఆర్ ఏఎఫ్ఏయూ లో సోమవారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు.లైబ్రరీ అధ్యాపకులు డా' సురేంద్రశర్మ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం లో గ్రంథాల యాల పాత్ర మరువ లేనిదనిఅ న్నారు.గ్రంథాలయం లేకుంటే గతం, భవిష్యత్ ఉండదన్నారు. విద్యార్థు లకు సేవలందిస్తున్న లైబ్రరీ సిబ్బందిని ఇంచార్జి రిజిస్ట్రార్ ఎన్. రాజేష్ కుమార్ రెడ్డి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల కోఆర్డినేటర్లు, లైబ్రేరియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు



తొండూరు మేజర్ న్యూస్ : శ్రావణ సోమ వారం సందర్భంగా తొండూరు మండలంలోని ఇనగలూరు గ్రామంలో వెలసిన శివాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా స్వామివారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం,పార్వతి అమ్మ వారికి కుంకుమార్చనలు,విశేష పూజలను అర్చకుడు తిరుతోపు లక్ష్మినరసయ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూలతో స్వామి వారిని అలంకరించారు.

# విక్రమ్ సారాభాయ్ సేవలు స్ఫూర్తిదాయకం



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: విక్రమ్ సారాబాయ్ భారత అంతరిక్ష పితామహుడని దేశానికి ఆయన చేసిన సేవలు విద్యార్థులందరికీ స్ఫూర్తిదా య కమని డాక్టర్ వైయస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యునివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ ఎన్.రాజేష్ కుమార్ రెడ్డి అన్నారు.విక్రమ్ సారాభాయ్ జయంతిని పురస్కరించుకొని కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సారాభాయ్'స్ఫూర్తితో విద్యార్థులంతా గణితం,రసాయనం,భౌతిక శాస్త్రంలో పరిశోధనలు జరిపి శాస్త్రవేత్తలుగా రాణించారని ఆకాంక్షించారు. ఇంచార్జి రిజిస్ట్రార్ ఎన్.రాజేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విక్రమ సారాబాయ్ దేశంలో పలు ప్రతి ష్టాత్మక సంస్థలను నెలకొల్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకులు డా' ఫణీంద్ర రెడ్డి,వివిధ విభాగాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.